నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

శనివారం | జూలై 06, 2024 | www.navatelangana.com

కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రొఫెసర్ హేమాంగిని చంద్రశర్మ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా ప్రొఫెసర్ హేమాంగిని చంద్రశర్మ అన్నారు. శుక్రవారం 'నిట్'లో సెమినార్ హాలు చంద్రశేఖర్ హాలులో మూడు కొత్త చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కొత్త చట్టాల్లో తెచ్చిన మార్పులు, తొలగింపులను ప్రతి పౌరుడు తెలుసుకోవడం ఆవశ్యమన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. వరంగల్ 'నిట్' డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాలను అర్థం చేసుకోవడం, అందులో జరిగిన మార్పులను తెలుసుకోవడం అత్యంత అవసరమన్నారు. కొత్త చట్టాలపై అవగాహన సదస్సు కోసం ఇప్పటి వరకు ఎదురుచూశానన్నారు. తొలుత ప్రొఫెసర్ హేమాంగిని చంద్రశర్మను చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఎ వేణుగోపాల్ పరిచయం చేశారు.

కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్సీ సారయ్య

'తూర్పు'లో మారనున్న సమీకరణలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కాంగ్రెస్‌లో చేరడంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు మారనున్నాయి. ఇప్పటికే ఈ నియోజకవర్గంలో మేయర్ గుండు సుధారాణి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కాంగ్రెస్‌లో చేరడం గమనార్హం. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొండా సురేఖ రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్‌లో చేరికపై మంత్రి సురేఖ ఒకింత అసంతృప్తిని వ్యక్తం చేసిన విషయం విదితమే. తాజాగా 'బస్వరాజ్' చేరికపై మంత్రి స్పందన ఎలా ఉంటుందో మరీ అన్న చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతుంది. 'బస్వరాజ్' కాంగ్రెస్ చేరికలో సీనియర్ కాంగ్రెస్ నేత రామసహాయం సురేందర్‌రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు తెలిసింది. ఏదేమైనా 'బస్వరాజ్' చేరికతో కాంగ్రెస్ పార్టీలో సమీకరణలు మారనుండగా, బీఆర్ఎస్ ఖాళీ అవుతున్న పరిస్థితి నెలకొంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడంతో రాజకీయ సమీకరణలు మారనున్నాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ సారయ్య గురువారం అర్ధరాత్రి హైద్రాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో సీఎం, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మొత్తం ఆరుగురు ఎమ్మెల్సీలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం గమనార్హం.

ఇదిలావుంటే ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కాంగ్రెస్‌లో చేరడంతో 'తూర్పు' నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు మారనున్నాయి. గతంలో 'తూర్పు' నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన కొండా సురేఖ, నాడు కాంగ్రెస్ అభ్యర్థి బస్వరాజ్ సారయ్యను 50వేల భారీ మెజార్టీతో ఓడించిన విషయం విదితమే. అనంతరం 'కొండా' బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరగా, 'బస్వరాజ్' బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరాక 'బస్వరాజ్'కు ఎమ్మెల్సీ పదవి దక్కింది. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో గతంలో సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌లో పని చేసిన ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కాంగ్రెస్‌లో చేరుతారని ముందు నుంచి ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే తాజాగా 'బస్వరాజ్' కాంగ్రెస్‌లో చేరారు.

తెర వెనుక 'రామసహాయం'

ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కాంగ్రెస్‌లో చేరడం వెనుక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 'బస్వరాజ్' గురువు, మాజీ ఎంపి రామసహాయం సురేందర్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు. తన గురువు రామసహాయం సురేందర్‌రెడ్డి కోరిక మేరకే కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు 'బస్వరాజ్' స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన 'బస్వరాజ్'కు ఏం హామీ లభించిందనే విషయంలో సర్వత్రా చర్చ సాగుతుంది. పార్లమెంటు ఎన్నికల్లో 'తూర్పు' నియోజకవర్గంలో బీజేపీ మెజార్టీ సాధించడంతో కాంగ్రెస్ పెద్దలు ఈ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యను పార్టీలోకి తీసుకోవాలని భావించినట్లు తెలుస్తుంది. గతంలో ఇదే నియోజకవర్గంలో మేయర్ గుండు సుధారాణి రాకపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య



రాకపై స్పందించకపోవడం గమనార్హం. పార్టీ అంతర్గత నిర్ణయాల్లో భాగంగానే ఈ చేరిక జరిగిందని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది.

అసంతృప్తి ఉన్నా..

'తూర్పు' నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు వరుసగా కాంగ్రెస్‌లో చేరుతున్నా మంత్రి కొండా సురేఖ వ్యతిరేకించే పరిస్థితి లేకుండా పోయింది. నియోజకవర్గంలో పట్టు సడులుతుండడంతో పార్టీ హైకమాండ్ ఈ మేరకు రాష్ట్రస్థాయిలోనే నిర్ణయాలు తీసుకుంటున్నట్లు కనిపిస్తుంది. జగిత్యాల నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యే సంజయ్‌ని కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బహిరంగంగానే విమర్శలు చేసినా, ఈ విషయంలో ఏమీ చేయలేకపోయారు. జీవన్‌రెడ్డిని ఢిల్లీకి పిలుపించుకొని నచ్చజెప్పి ఆయనకు ప్రాధాన్యత ఏమీ తగ్గదని హామీనిచ్చి పంపారు. ఇదే క్రమంలో పార్టీలో చేరికలుంటాయని రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ బహిరంగంగానే ప్రకటించారు. ఈ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి సీఎం రేవంత్‌రెడ్డి హైద్రాబాద్‌కు రాగానే బీఆర్ఎస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ సూచనల మేరకే పార్టీలో చేరిక ప్రక్రియను ముందుకు తీసుకుపోతున్నట్లు స్పష్టమవుతుంది.



సీకేఎం ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల

- ఐద్వా ఆధ్వర్యంలో సీకేఎం హాస్పిటల్‌లో సర్వే

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని సీకేఎం హాస్పిటల్‌లో నెలకొన్న తీవ్రమైన సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. శుక్రవారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీకేఎం హాస్పిటల్‌లో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించగా హాస్పటల్‌లోని బాలింతలు ఇతర పేషెంట్స్ వారు పడుతున్న ఇబ్బందులను ఐద్వా ప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ సీకేఎం హాస్పిటల్‌లో బ్లడ్‌బ్యాంక్ లేకపోవడం వల్ల ఎంజీఎం హాస్పిటల్‌కు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలో పేషెంట్ కండిషన్ సీరియస్‌గా ఉంటే ఎంజీఎం నుండి బ్లడ్ వచ్చేలోపే పేషంట్ ప్రాణాపాయస్థితికి వెళ్లే ప్రమాదం ఉన్నందున వెంటనే సీకేఎం హాస్పిటల్‌లో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాగునీటి కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. హాస్పటల్‌లో గర్భిణులు డెలివరీ అయితే ఆస్పత్రి సిబ్బంది ఆడపిల్ల పుడితే రూ.1500, మగ పిల్లవాడు పుడితే రూ.3వేలు ఇవ్వాలని సిబ్బంది డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి ఆరోపించారు. హాస్పటల్‌లో సరిపడా మందులు లేకపోవడంతో హాస్పటల్‌కు వచ్చే పేదలు ఎక్కువగా మందులు బయటనే కొంటున్నారని అన్నారు. హాస్పిటల్‌లోని టాయిలెట్స్‌లో నీరు రాక దుర్గంధం వెదజల్లుతుందన్నారు. ఇప్పటికైనా హాస్పటల్ అధికారులు స్పందించి హాస్పటల్లోని వార్డులను, టాయిలెట్స్‌ను శుభ్రపరచాలన్నారు. అనంతరం సర్వేలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఐద్వా ప్రతినిధులు హాస్పటల్ సూపరింటెండెంట్ నిర్మలను కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు భాషిపాక సంగీత, దయ్యాల లక్ష్మి, మౌనిక, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఎంజీఎం ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలోని మహాత్మా గాంధీ మెమో రియల్ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం జిల్లా ఇంచార్జ్ మంత్రి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం హైదరాబాదులో జరిగిన సమీక్ష సమావేశంలో ఆదేశించిన మేరకు ఆసుపత్రిలోని స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవనాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ సంబంధిత శాఖల అధికారులతో కలియ తిరుగుతూ భవన స్థితిగతులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నేరుగా నర్సింగ్ విద్యార్థుల సమస్యలు, అందిస్తున్న మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. భవనం శిథిలావస్థకు చేరుకున్న దృష్ట్యా వెంటనే విద్యార్థులకు ఇతర భవనంలోకి మార్చాల్సిన అవసరముందని అన్నారు. హౌసింగ్, టీజీఎంఐడిసి, ఆర్అండ్‌బీ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ అధికారులు భవనాన్ని పరిశీలించి భవన స్థితిగతులు, చేయాల్సిన మరమ్మత్తులపై తక్షణమే నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎంజీఎం ఆసుపత్రి పరిధిలో గల జూనియర్ డాక్టర్లు, స్కూల్ ఆఫ్ నర్సింగ్ మొత్తం 500మంది విద్యార్థులకు ప్రత్యామ్నాయ వసతి కోసం అవసరమయ్యే భవనం గురించి అధికారులతో చర్చించారు. వరంగల్ నగరంలోని రామ్‌కిలో గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన కొత్తగా నిర్మించిన భవనాలను, ఇతర రెండు ప్రాంతాలలోని భవనాలను కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు ప్రాంతాల్లో పరిశీలించిన భవనాలలో ప్రత్యామ్నాయ ఏర్పాటుకు అనువైనదిగా ఉన్న భవనంలో విద్యార్థులకు మార్చుటకు గాను అనుమతి నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవనంలో మరమ్మత్తులు చేపట్టుటకు, ఆసుపత్రిలో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయుటకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టీజీ ఎంఐడిసి అధికారులను ఆదేశించారు. అంతకు ముందు ఆసుపత్రిలోని అవుట్ పేషంట్ వార్డు, ఎమర్జెన్సీ వార్డును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఎమర్జెన్సీ వార్డులో ఏసీ పని చేయక పోవడం, అపరిశుభ్రంగా ఉండడంపై కలెక్టర్ ఆగ్రహం చేశారు. ఆయా విభాగాల వద్ద రోగులకు కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపర్డెంట్ చంద్రశేఖర్, కెఎంసి ప్రిన్సిప ల్ మోహన్ దాస్, ఆర్ ఎంఒ శ్రీనివాస్, జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి టీజీఎంఐ డిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేల మట్టమవుతున్న అభివృద్ధి పనులు

లక్షలాది రూపాయల

ప్రజాధనం మట్టి పాలు

అభివృద్ధి పనుల్లో భారీ అవినీతి

కమీషన్ల మత్తులో అధికార యంత్రాంగం



నవతెలంగాణ-వాజేడు

ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా అక్రమంగా బినామీ పేర్లతో పనులను దక్కించుకొని, నాసిరకమైన పనులు చేపట్టి కోట్ల రూపాయలు కొల్లగొట్టే, వలస గిరిజనేతర కాంట్రాక్టర్లపై కఠి నమైన చర్యలు తీసుకోవాలని, ఆదివాసి సంఘాలు మండల ప్రజలు కోరుతున్నారు. కమిషన్ల కోసం అధికారులు, అధికార పార్టీల నాయకులు అర్హత లేని కాంట్రాక్టర్లకు ఇష్టాను సారంగా మండలంలో పలు అభివద్ధి పనులు అప్ప జెప్పడంతో కాంట్రాక్టర్లు కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కొల్ల గొడుతూ భారీ అవినీతికి పాల్పడు తున్నారని, నాసిరకం పనులకు కేరాఫ్ అడ్రస్ వాజేడు మండలంగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. నాసిరకంగా పనులు చేపడుతూ మున్నాళ్లకే పరిమితమయ్యేలా నిర్మిస్తూ ప్రభుత్వ సొమ్మును కాల్ చేస్తున్న సదరు కాంట్రాక్టర్లను మళ్లీ ఎలాంటి అభివృద్ధి పనులు చేసేందుకు వీలు లేకుండా క్రిమినల్ కేసులు పెట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, కమీషన్లకు కక్కుర్తి పడి మండల అభివద్ధికి వచ్చే ప్రతి పనిని, బినామీ కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం వెనక గల ఆంతర్యం ఏమిటి అనేది జగమెరిగిన సత్యం. కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని కాంట్రాక్టర్లు కొల్లగొడుతున్న,'విల్లు విరిగి నేలరాలిన' తమకు ఏమి సంబంధం లేదనే రీతిలో,



ఇంజనీరింగ్ జిల్లా, మండల అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్నారు.

వాజేడు మండలంలో ఇంజనీరింగ్ అధికారులు గాలుల మేడలో పిల్లర్స్ లేకుండా వైకుంఠధామాలు నిర్మించడంతో చిన్నపాటి గాలివానకే కుప్ప కూలిపోయింది. రూ.12లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించిన వైకుంఠ గ్రామంలో పిల్లర్లకు పునాదులు లేకుండా బర్నింగ్ ప్లాట్లను నిర్మించడంతో నాలుగేళ్లకే చిన్నపాటి గాలి వానకు కుప్పకూలిపోయింది.

ఇటీవల జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నాలుగు లైన్ల వెడల్పు రోడ్డు కోసం రూ.7కోట్ల పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్, నాసిరకంగా పనులు చేపట్టడంతో రోడ్డు కంగిపోయి, బీటలు పడి పగిలిపోయింది. మండలంలో సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, డ్రైనేజీల నిర్మాణాలలో కూడా కాంట్రాక్టర్లు భారీ మొత్తంలో అవినీతికి పాల్పడి కోట్ల రూపాయల కొల్లగొట్టినట్లు మండల ప్రజానీకం విమర్శిస్తున్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి



అభివద్ధి పనుల పర్యవేక్షణలో ప్రభుత్వ యంత్రాంగం లోపం వలన ఇష్టా రాజ్యంగా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టి ప్రజాధనం దుర్వినియోగానికి సహ కరించిన ఇంజనీరింగ్ అధి కారులపై చర్యలు తీసుకోవాలి.

పూనెం రామ చంద్రరావు(తెలంగాణ భూమి పుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు)

కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలి



ఇష్టానుసారంగా నాసి రకంగా పనులు చేప డుతూ ప్రజాధనం కొల్ల గొడుతున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి క్రిమినల్ కేసులు పెట్టాలి.పనుల పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యం చేసిన అధికారులను సస్పెండ్ చేయాలి.

కొప్పుల రఘుపతి (సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, వాజేడు)

బొగ్గు గనుల వేలాన్ని ఉపసంహరించుకోవాలి

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

వరంగల్ జిల్లా ఏవోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-వరంగల్

దేశవ్యాప్తంగా 61బొగ్గు గనుల వేలం పాటను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో ఏవో శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారం బాబు మాట్లాడుతూ బొగ్గు గనుల వేలం పాటను గత నెల 21న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని,అందులో సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి ఉపరితల బొగ్గు గని కూడా ఉందన్నారు.దీన్ని వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టినట్టు తెలిపారు.

135 ఏండ్ల చరిత్ర కలిగి గోదావరి పరివాహక ప్రాంతంలో బొగ్గునిక్షేపాలు ఉండి సింగరేణి యాజమాన్యంలో నడుస్తుండగా 2015లో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ ద్వారా తన ఆధీనంలోకి తీసుకున్నదని, గతంలోనే కోయగూడెం, సత్తుపల్లి ఓపెన్‌కాస్ట్ గనులు ప్రైవేటుపరం అయ్యాయని ఆరోపించారు. మళ్లీ ఇప్పుడు మంచిర్యాల



జిల్లా నెన్నెల మండలం శ్రావణపల్లి గ్రామంలోని ఓపెన్ కాస్ట్ గనిని కేంద్రం ప్రైవేటుపరం చేయబోతున్నదని, దీనివల్ల రాబోవు రోజుల్లో సింగరేణిలోని ఒక్కొక్క గని ప్రైవేటుపరం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రావణపల్లి ఓపెన్ కాస్ట్‌ను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు కోయగూడెం సత్తుపల్లి గనులు కూడా సింగరేణికి కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు బాబు, సీపీఐ జిల్లా కార్య దర్శి మేకల రవి, సీపీఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, సహాయ కార్యదర్శి దామెర కష్ణ, ఎండీ యాకూబ్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీకి ఆధార్ ఆన్‌లైన్‌లో నమోదు చేపట్టాలి

బ్యాంకులో డిపాజిట్‌కు అధిక వడ్డీ శాతం

నవతెలంగాణ-నెక్కొండ

అర్హులైన రైతులకు పంట రుణమాఫీకి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రైతుల ఆధార్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేపట్టాలని డిసిసి బ్యాంక్ ఏజీఎం కష్ణమోహన్ సూచించారు. నెక్కొండ డిసిసిబి బ్యాంక్ లో మేనేజర్, సిబ్బంది, సొసైటీ సీఈఓ లకు శుక్రవారము సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏజీఎం ముఖ్యఅతిథిగా హాజరై బ్యాంకులో తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బ్యాంకులో రైతులకు రుణాల మంజూరు , రుణాల వసూళ్లతోపాటు బ్యాంకులో డిపాజిట్ పెంపు విషయంపై చర్చించారు. రైతుల సహకార బ్యాంకుల్లో రైతులు, ఖాతాదారులు డిపాజిట్లు పెంచితే మిగిలిన బ్యాంకుల కంటే అధిక వడ్డీ శాతం చెల్లించే విషయాన్ని ఖాతాదారులకు వివరిస్తూ బ్యాంకుల్లో డిపాజిట్లు పెంచేలా అందరూ పని చేయాలన్నారు. బ్యాంకులో డిపాజిట్ చేస్తే తెలంగాణ



దశాబ్ది డిపాజిట్ పథకం ద్వారా అత్యధికంగా 8.10 శాతం వడ్డీ చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో బ్యాంకు మేనేజర్లు రజిత, తిరుపతి, సూపర్వైజర్ నితిన్ కామ సొసైటీ సీఈవోలు మోడెం సురేష్, వీరస్వామి, జనార్ధన్, రమేశ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



బస్ డిపో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

నవతెలంగాణ ఏటూరు-నాగారం ఐటీడీఏ

ఆర్టీసీ డిపో నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డులో ఇప్పటికే కేటాయించబడిన ఆర్టీసీ బస్సు డిపో స్థలాన్ని జిల్లా కలెక్టర్ దివాకర ఆర్టీసీ అధికారులతో కలిసి పరిశీలించారు. 1991లో ఆర్టీసీ డిపో మంజూరు చేశారు. అనివార్య కారణాలతో డిపో పనులు ఆగిపోయినట్లు స్థానిక ప్రజలు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం అక్కడ ఉన్న 3ఎకరాల 32గుంటల స్థలంలో కొత్త భవనం, వాహనాల సర్వీసింగ్, బంక్, సీసీ రోడ్లు తదితర కూడిన నిర్మాణాలను చేపట్టాల్సి ఉంటుందని కలెక్టర్ ఆర్టీసీ అధికారులకు వివరించారు. ప్లాన్స్‌తో కూడిన ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. గతంలో నిర్మించిన భవనం పూర్తిగా శిథిలమై ఉందని, దాన్ని పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ డిపో ఏర్పాటుపై వరంగల్ ఆర్టీసీ 2డిపో మేనేజర్ సురేష్‌కుమార్‌తో చర్చించారు. ఆయన వెంట ఆర్టీసీ ఈఈ భాస్కర్, డీటీ రాజేశ్వర్‌రావు, తదితరులున్నారు.



వరదలపై గజ ఈతగాళ్లకు అవగాహన

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ భూపేంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని మత్స్యకారులు, గజ ఈతగాళ్లలతో ఐటీడీఏలో విపత్తులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేంద్రకుమార్ మాట్లాడుతూ వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తులు సంభవించినప్పుడు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ఎఫ్) అందించే సేవలపై వివరించారు. వరదల సమయంలో ఎవరూ వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దన్నారు. వరదల వల్ల ముంపు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. స్థానిక రెవెన్యూ అధికారులకు సమాచారం అందిస్తే తాము వేగంగా వచ్చి ఆపదలో ఉన్నవారిని రక్షిస్తామని చెప్పారు. కోయగూడ ఎల్లాపురం వద్ద సరైన రోడ్డు మార్గం లేక జీడివాగు ఉప్పొంగితే నాలుగు గ్రామాల ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి ఉండదని మాజీ సర్పంచ్ గార ఆనంద్ తెలిపారు. అక్కడ ఒక పడవను ఏర్పాటు చేయాలని కోరారు. వరదల సమయంలో జాలర్లు తమకు సహాయంగా ఉండాలని ఎన్‌డీఆర్ఎఫ్ బందం కోరారు. కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఏఎస్ఐ నరేంద్రసింగ్ యాదవ్, త్యాగరాజన్, శ్రీనివాస్, వెంకటరవి, జనార్దన్ పాల్గొన్నారు.



గుడిసెవాసులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ధర్నా

నవతెలంగాణ-వాజేడు

గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గిరిజన గిరిజనేతర పేదలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ముందుగా గుడిసెల వద్ద నుంచి విద్యుత్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా చేపట్టారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గుగ్గిళ్ల దేవయ్య, బచ్చల కష్ణబాబు మాట్లాడుతూ పేదలకు విద్యుత్ సౌకర్యం లేకపోవటం వలన చీకటిలో నివాసం ఉండాలంటే భయపడుతూ ఉండాల్సి వస్తుందని, దీంతో విష జంతువులు వస్తున్నాయని, గిరిజన, గిరిజనేతర పేదలు అనేకమార్లు అడుగుతున్న పట్టించుకోవటం లేదని ఆరోపించారు. దీంతో విద్యుత్ అధికారులు ఉన్నతాధికారులతో చర్చించి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోలేం ముత్తయ్య, సురేష్,సమ్మక్క,యశోద, సోనియా, రాణి, సీత పాల్గొన్నారు.



అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దు

పస్రా సీఐ రవీందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

అడవులలో వెలసిన గుత్తి కోయగుడాలలో అపరిచితులు వస్తే ఆశ్రయం కల్పించకూడదని పసర పోలీస్ స్టేషన్ సిఐజి రవీందర్ అన్నారు. శుక్రవారం పసర నూతన సీఐ రవీందర్, ఎస్సై కమలాకర్, సిబ్బందితో కలిసి పసర పరిధిలోని పందిరిదోన గుత్తికోయగూడెంను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ గూడెం ప్రజలతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించకుడదని ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామానికి వస్తే సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక మైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న వానాకాలం దృశ్య వరదలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.



రామచంద్రపురంలో రైతులకు శిక్షణ

నవతెలంగాణ-ములుగు

మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో రైతులకు వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌చంద్ర వివిధ పంటలలో సంరక్షణ చర్యలు, వ్యవసాయ శాఖ కార్యక్రమాలు గురించి వివరించారు. జిల్లా వెటర్నరీ అధికారి రవికుమార్ పశుసంపదపై, వారి శాఖ స్కీములు వివరించారు. జిల్లా హార్టికల్చర్ అధికారి అనసూయ ఆయిల్ ఫామ్, పండ్ల తోటల పెంపకం గూర్చి వివరించారు. కార్యక్రమంలో ఏవో ములుగు సంతోష్, హెచ్ఓ కళ్యాణి, స్నేహ, రైతు సంఘం రైతులు, ఐఎఫ్ఎఫ్సిఓ కంపెనీకి చెందిన అధికారి విశాల్ తమ డ్రోన్‌తో మందుల పిచికారి చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

పని వేళల మార్పు జీవోను ఉపసంహరించుకోవాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు



నవతెలంగాణ-దామెర

గురుకుల పాఠశాలల్లో పని వేళలను మార్చి అన్ని గురుకులాలకు ఒకటే కామన్ టైం టేబుల్ వర్తింపజేస్తూ ఇచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఒగ్లాపూర్ పరకాల సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ జీవోను నిరసిస్తూ ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థలకు ప్రకటించిన పని వేళల్లో శాస్త్రీయత లోపించిందని, విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెంచే విధంగా ఉందని వెంటనే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలన్నారు. గత ప్రభుత్వం అరకొర సౌకర్యాలు ఉన్న అద్దె భవనాల్లో గురుకులాలు ఏర్పాటు చేసిందని సరియైన సౌకర్యాలు లేని గురుకులాల్లో ఇలాంటి పనివేళలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. విద్యార్థులు ఏమీ తినకుండా మూడు నాలుగు గంటల పాటు తరగతి గదిలో ఎలా కూర్చుంటారన్నారు. గురుకులాల్లో పని చేసే సిబ్బంది, ఉపాధ్యాయులకు వసతి సౌకర్యాలు లేవని ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులు రాత్రి 9గంటల వరకు ఎలా పనిచేస్తారన్నారు. ఇప్పటికైనా అప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు నిలిపివేయాలని అన్నారు.

ఈ నిరసన ప్రదర్శనలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్‌పీపి.శంకర్, వీరస్వామి, ప్రియ, సౌమ్య, శిరీష, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు రైతు సంఘం వినతి



నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు, అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్‌రావుల ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్‌చైర్మన్ చిన్నారెడ్డిలను కలిసి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామినాథన్ కమిటీ సూచన ప్రకారం న్యాయంగా పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలి, పంటల బీమా పథకం పంట నష్టం జరిగిన 30రోజుల్లో జరిగిన నష్టానికి తక్కువ కాకుండా నష్టపరిహారం చెల్లించేలా కృషిచేయాలని వ్యవసాయశాఖ మంత్రిని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు యాదగౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్, జిల్లా కోశాధికారి అంతంగారి వెంకటేశం, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లాఅధ్యక్షులు రామలింగారెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, వివిధ జిల్లాల రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

కందకట్ల కాంప్లెక్స్‌లో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ యూనివర్సిటీ జంక్షన్‌లోని కందకట్ల కాంప్లెక్స్‌లో కందకట్ల ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కందకట్ల రాంప్రసాద్ ఆధ్వర్యంలో కందకట్ల శ్రీలేఖ 30వ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కందకట్ల రాంప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా రక్తదాన శిబిరంనిర్వహిస్తున్నామని అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదన్నారు. ఒక్కరు రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న ముగ్గురు ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి కాంప్లెక్స్‌లోని అన్నిషాపుల యజమానులు, వర్కర్స్ పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో శ్యాంప్రసాద్, వరుణ్ రెడ్డి, కార్తీక్, శివప్రసాద్, ఆనంద్, హరి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీమాచెక్కు పంపిణీ



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని అక్కంపేటలో ప్రొఫెసర్ జయశంకర్ పురుషుల పొదుపు సంఘ సభ్యుడు బొల్లబోయిన బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబానికి సంఘం ద్వారా సామూహిక నిధి పథకం రూ.1.30 లక్షలు, అభయ నిధి పథకం ద్వారా రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని దుగ్గొండి సమితి అధ్యక్షులు ఎండి ఉస్మాన్, సంఘం అధ్యక్షులు రాయరాకుల రమేష్, రమేష్ కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోపు శ్రీను, బిక్షపతి, రమేష్, సోమ రమేష్, వేణు, బిక్షపతి, జంగం రమేష్, శ్రీనివాస్,శ్రీను భద్రయ్య, గణకులు ఎండి హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు వెల్లడి



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) డిగ్రీ బీఏ, బీకాం,బీఎస్సీ రెండవ, నాలుగు, ఆరవ సెమిస్టర్ పరీక్షలు మే, జూన్‌లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి విడుదల చేశారు. రెండవ సెమిస్టర్‌కు 1026 మంది విద్యార్థులు హాజరుకాగా 429 (41.81) శాతం ఉత్తీర్ణులయ్యారని, నాలుగవ సెమిస్టర్‌లో1053 మంది పరీక్షకు హాజరు కాగా 540 మంది విద్యార్థులు (51.28)శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 6వ సెమిస్టర్‌లో మొత్తం విద్యార్థులు 731 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 526 మంది విద్యార్థులు (71.96 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు రిజిస్ట్రార్ మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షలు నియంత్రణ అధికారి ప్రొఫెసర్ నరసింహ చారి, సహాయ పరీక్షలు నియంత్రణ అధికారి సౌజన్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లరమేష్, ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల పరీక్షల విభాగం అధికారులు డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ నహీదాపర్వీన్, డాక్టర్ రాజు, డాక్టర్. రాజశేఖర్, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ పరీక్షలను పరిశీలించిన రిజిస్ట్రార్

నవతెలంగాణ-సుబేదారి

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న పోస్ట్ గ్రాడ్యుయేషన్ నాలుగవ సెమిస్టర్ పరీక్షలను శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్ష కేంద్రంలో కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షలు నియంత్రణ అధికారి ప్రొఫెసర్ నరసింహ చారి పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పులు జరగకూడదని, పరీక్షలలో విద్యార్థులు ఎలాంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 7న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఇందిరాపార్కులో నిర్వహించనున్న టీఎస్ ఎమ్మార్పీఎస్ వంగపల్లి నిరసన దీక్షను మాదిగలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. దీక్షను జయప్రదం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్‌లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయ్ కుమార్, నాయకులు ఇల్లందుల భాస్కర్, గిన్నారపు అనిల్ కుమార్, జన్ను సంజీవ్, రూపాస్, దుప్పటి కోటి, కిరణ్, ప్రదీప్, పవన్, శ్యామ్, ధనుష్, శంకర్, భాను తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి : ఏపీఎం రాజు



నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని గ్రంథాలయంలో పాఠకులకు, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పుస్తకాలతోపాటు మౌళిక సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని రాష్ట్ర పౌర గ్రంథాలయ సంచాలకులు ఏపీఎస్ రాజు పేర్కొన్నారు. పరకాల గ్రంథాలయాన్ని శుక్రవారం సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల అభివృద్ధి పటిష్టతతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నూతన విధివిధానాలను రూపొందిస్తుందని అందులో భాగంగా పరకాల పట్టణ గ్రంథాలయంలో నిరుద్యోగులు, విద్యార్థులకు పోటీపరీక్షలకు సం బంధించి స్టడీ మెటీరియల్, పాఠ్యపుస్తకాలను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. అంతేకాకుండా అదేవిధంగా మౌలిక సదుపాయాల కల్పనతోపాటు 2024 -25 వార్షిక బడ్జెట్లో బిల్డింగ్ మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. అనంతరం గ్రంథాలయ పాఠకులు రాజేంద్రప్రసాద్ ఏపీఎస్ రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శశిధ, అరుణ, రాధా, సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కార్మికుల కోరికల దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-నయీంనగర్

జాతీయ కార్మికుల కోరికల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 10న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించనున్న ధర్నాలో కార్మికవర్గం పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో టీ.ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశంలో రాగుల రమేష్ మాట్లాడుతూ సీఐటీయూ ఆల్‌ఇండియా కమిటీ పిలుపుమేరకు కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ధర్నా చేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి, గత పదేళ్లుగా సాగించుకున్న ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే బొగ్గు గనుల ప్రైవేటీకరణకు పూనుకున్నదన్నారు. నాలుగు లేబర్‌కోడ్లను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు సాధించేందుకు పోరాటాలు ఉధృతం చేయాలన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 6 నెలలు గడిచినా కార్మికుల కనీస వేతనాల ఊసే లేదని పైగా అంగన్‌వాడీలను అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి అన్యాయంగా ఇంటికి పంపిస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిజెపి బాటలోనే ప్రయాణిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. 30 ఏళ్లుగా పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు పరీక్షలు నిర్వహిస్తామని నిర్ణయించడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ గాదె ప్రభాకర్‌రెడ్డి, బొట్ల చక్రపాణి, పుల్ల అశోక్, పెండ్యాల రవి, బొల్లారపు సంపత్, రజిత, జిల్లా కమిటీ సభ్యులు యాకయ్య, బానోతు వెంకన్న, పల్లె రామన్న, రాజేష్, కే.జమున, కే.రమాదేవి, ఎస్.శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

గ్రావిడ్ హోం హాస్పిటల్‌లో సిజేరియన్ తర్వాత సాధారణ ప్రసవం



- నార్మల్ డెలివరీకి ప్రయత్నం చేస్తాం
- సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్య వందనశెట్టి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ ఏషియన్ శ్రీదేవిమాల్ రోడ్డులోని గ్రావిడ్ హాస్పిటల్‌లో గురువారం రాత్రి భూపాలపల్లి జిల్లాకు చెందిన గంపాల ప్రనూష అనే మహిళకు సాధారణ ప్రసవం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్య వందనశెట్టి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో నార్మల్ డెలివరీ చాలా తక్కువగా జరుగుతున్నాయన్నారు. మొదటి కాన్పు ఆపరేషన్ ద్వారా జరిగి తర్వాత రెండవ కాన్పు కోసం గ్రావిడ్ హాస్పిటల్లో సంప్రదించగా ఇక్కడ ఉన్న అనుభవజ్ఞులైన వైద్యుల సారథ్యంలో నార్మల్ డెలివరీ చేయడం జరిగిందని వివరించారు. మొదటి నుండి గ్రావిడ్ హాస్పిటల్లో చెకప్ చేయించుకోవడం వల్ల నార్మల్ డెలివరీ అయ్యేటట్లు రోజువారి ఎక్సర్‌సైజ్, వాకింగ్ చేయిస్తూ నార్మల్ డెలివరీకి సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మధ్యకాలంలో ఏ హాస్పిటల్‌కు వెళ్లినా మొదటగా ఆపరేషన్ చేయాలని అనడం జరుగుతుంది కాని గ్రావిడ్‌హాస్పిటల్‌లో ప్రతి పేషెంట్ కూడా నార్మల్ డెలివరీ అయ్యేలా 100 శాతం కృషి చేస్తామన్నారు. తమ హాస్పిటల్‌లో పేద మధ్యతరగతి ప్రజలకు అతితక్కువ ధరలకే వైద్యం అందించబడుతుందని ఆమె తెలిపారు.

సాధారణ ప్రసావం జరగాలంటే గ్రావిడ్ హోం స్త్రీలు ప్రసూతి నవజాత శిశువుల హాస్పిటల్‌లో ప్రత్యేక సదుపాయాలతో ఎమర్జెన్సీ సౌకర్యం 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండడం, ఐసీయూ సదుపాయాలు, నొప్పిలేని ప్రసవం, టు లామినర్ ఆపరేషన్ థియేటర్లు, లెవెల్ ఫోర్ ఎన్ఐసీయూ వెంటిలేటర్లు, ఇంక్యూబెటర్లు, పిల్లల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు, యూరో గైనకాలజీ సేవలు, ఆధునాతన డెలివరీగదులు, అంబులెన్స్ సౌకర్యం, హైదరాబాద్ తర్వాత మన వరంగల్‌లోని మొదటి టు లామినర్ ఆపరేషన్ థియేటర్లు, హైదరాబాద్ తరహాలో డాక్టర్ల బృందం అత్యాధునిక సౌకర్యాల సేవలందించే గ్రావిడ్ హోం హాస్పిటల్‌ను వరంగల్ చుట్టూ ఉండే వివిధ జిల్లాల ప్రజలు ఉపయోగించుకునే విధంగా హనుమకొండలో ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రావిడ్‌హోం హాస్పిటల్ సీఈవో డాక్టర్ ప్రదీప్ కోరారు.

సంపత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాడబోయిన లింగయ్య



నవతెలంగాణ-భీమదేవరపల్లి

గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు గోదల సంపత్ మృతి బాధాకరమని ప్రభుత్వం మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శాతబోయిన రమేష్‌లు అన్నారు. సంపత్ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఆ సంఘ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపత్ గొర్లమేకలపెంపకం దారుల సంఘానికి ఎనలేని కృషి చేశారన్నారు. నివాళులర్పించిన వారిలో చంటయ్య పల్లె తాజా మాజీసర్పంచ్ గుంటిఓదెలు,జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంటే సమ్మయ్య, వేల్పుల రమేష్, సహాయ కార్యదర్శి మేకల సాంబరాజు, ఒగ్గు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మంగ బీరయ్య, నాయకులు ఆదరి రవీందర్, బండారి మహేందర్, పాత పెల్లి సంపత్, జుర్రు సంపత్, గంటే సాంబరాజు, సూత్రం కొమురయ్య, బత్తుల రాజయ్యలు ఉన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- టీఎన్‌జీఓస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్



నవతెలంగాణ-సుబేదారి

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ నిత్యం అందుబాటులో ఉంటామని టీఎన్‌జీఓస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. శుక్రవారం టీఎన్‌జీవో కేంద్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్‌లను హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్‌లు మాట్లాడుతూ మా మీద ప్రేమతో హనుమకొండ జిల్లా నేతలు మమ్మల్ని సన్మానించి మాపై గురుతర బాధ్యత పెట్టారని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు కృషిచేస్తూ అనునిత్యం ఉద్యోగులకు అందుబాటులో ఉంటామన్నారు. టీఎన్జీఓస్ యూనియన్ క్రమశిక్షణ గల సంఘం అని పేర్కొన్నారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి సిపిఎస్ సమస్య, ఇన్ కమ్ టాక్స్‌పరిధి పెంపు విషయం తీసుకెళ్లామని వారు పరిశీలిస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరి వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, నాయకులు సత్యనారాయణ గౌడ్, శ్యామ్ సుందర్, మోయిజ్, లక్ష్మి ప్రసాద్, రాజమౌళి, రాజేష్ ఖన్నా, గోపి కృష్ణ, గౌతం, అనంతుల శ్రీనివాస్, శ్యామ్, కుమార్, శ్రీధర్, లక్ష్మణ్, సుధాకర్, కృష్ణ, భరత్, రాజీవ్, అనూప్, ప్రణయ్, పృథ్వి, పైడి రాజు, రమేష్, వెంకటస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేతల అక్రమ అరెస్టు సిగ్గుచేటు

- ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు స్టాలిన్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యారంగం, నిరుద్యోగ సమస్యలపై ఉద్యమిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుమాలిన చర్య అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు న్యాయం చేయాలని, గ్రూప్‌పోస్టులను పెంచాలని, గ్రూప్స్ అభ్యర్థులు ఇచ్చిన టీజీపీఎస్సీ ముట్టడిలో భాగంగా గురువారం అర్ధరాత్రి నుండి మొదలు శుక్రవారం ఉదయం వరకు ఎస్ఎఫ్ఐ విద్యార్థిసంఘ నాయకులను పోలీసులు అరెస్టుచేస్తున్నారని ఇదేం తీరని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్‌ను కేయూ పోలీసులు, జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు ఈశ్వర్‌లను పరకాల పట్టణ పోలీసులు అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ప్రజాపాలనను నెలకొల్పుతానని హామీఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజాపాలన నెలకొల్పడం మానుకొని ప్రజాస్వామికంగా ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదాన్ని మోపుతుందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీని విడుదల చేసి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, గ్రూప్ పోస్టులను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలు దాటినప్పటికీ విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం విద్యారంగం పట్ల ప్రభుత్వ అసమర్థత కనిపిస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు ప్రభుత్వం పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాహాయ కార్యదర్శి జస్వంత్, పరిమల, రాజు సాయి, ప్రదీప్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకు రావాలి

- విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

కార్పొరేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజుల ను నియంత్రించడానికి చట్టం తీసుకురావాలని రాష్ట్రంలో విద్యాహక్కుచట్టం ప్రకారం పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో 25 శాతం ఉచిత విద్యను అందించాలని కోరుతూ ఏఐఎస్బి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా డిఈఓ కార్యాలయం వద్ద జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫీజు నియంత్రించడానికి కఠినచట్టాలు లేకపోవడంవల్లనే కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ చెలరేగి పోతున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రోహిత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసంచేస్తున్న సైబర్ నేరస్తుడి అరెస్ట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సాఫ్ట్‌వేర్ ఉద్యోగవకాశాలు కల్పిస్తానంటూ లక్షల్లో నిరుద్యోగుల నుండి వసూలు చేసిన సైబర్ నేరస్తుడిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ విభాగం పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. ఈ సైబర్ కేటుగాడు నుండి పోలీసులు సుమారు రూ.2 లక్షలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సైబర్‌క్రైమ్ విభాగం ఎసిపి విజయ్‌కుమార్ వివరాలను వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా చట్రాయి మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన పొనగంటి సాయితేజ (28) యంబిఏ పట్టా అందుకున్న నిందితుడు కొన్ని కంపెనీల్లో పెట్టుబడి పెట్టి నష్టపోవడంతో పాటు జల్సాలకు అలావాటుపడ్డాడు. దీనితో సులభంగా డబ్బు సంపాదించాలను కున్నాడు. తన వద్దవున్న కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉద్యోగఅవకాశాలు కల్పించే కొన్ని వెబ్‌సైట్లను వేదికగా ఎంచుకున్నాడు. ఈ వెబ్‌సైట్లలో తమ వివరాలను నమోదు చేసుకున్న నిరుద్యోగులకు సంబంధించిన సెల్‌ఫోన్ నంబర్లను సేకరించి సంబంధిత నిరుద్యోగులకు బ్యాక్‌డోర్ ద్వారా సాఫ్ట్‌వేర్ ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందని వారి ఫోన్లకు సంక్షిప్త సమాచారం పంపించేవాడు. ఇలాంటి మేసేజ్‌లకు స్పందించే నిరుద్యోగుల నుండి ఈ సైబర్ నేరగాడు ఇంటర్వ్యూ, పరీక్షలు, ట్రైనింగ్ అంటూ నిరుద్యోగుల నుండి నిందితుడు లక్షల్లో డబ్బు వసూళ్ళకు పాల్పడేవాడు. ఇదే తరహాలో నిందితుడు హనుమకొండ ప్రాంతంలోని ఓ నిరుద్యోగి నుండి సూమారు రూ.3 లక్షలకుపై డబ్బులు వసూలు చేసి ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో ఖంగుతిన్న బాధితుడు తాను మోసపోయినట్లుగా గుర్తించి వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్‌క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేయడంతో తక్షణమే స్పందించి కేసునమోదు చేసుకున్న సైబర్ క్రైమ్స్ పోలీసులు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దర్యాప్తు బృందం సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితుడు గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో సూమారు 35 మంది నిరుద్యోగుల నుండి సూమారు రూ. 45 లక్షలు వసూళ్ళు చేసినట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించాడు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్స్ విభాగం ఏర్పాటు చేసిన అనంతరం తొలిసారి అతి కొద్ది సమయంలో కేసు నమోదు చేసి నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఏసిపి విజయ్‌కుమార్, ఇన్స్‌స్పెక్టర్ రవి, ఎస్ఐలు శివ, చరణ్ కానిస్టేబుళ్ళుఆంజనేయులు,మహేందర్,రాజు,సంపత్‌లను సీపీ అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ



నవతెలంగాణ-దామెర

దామెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1989-90లో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థులు మౌళిక వసతుల కల్పనలో భాగంగా శుక్రవారం బీరువా,నాలుగు కంప్యూటర్ టేబుల్స్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృపాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి, హెచ్‌ఎం నవీన్, పూర్వ విద్యార్థులు డి.అశోక్, బి.నిరంజన్, వేల్పుల ప్రసాద్ , శ్రీనివాస్, వీరస్వామి, రవీందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
శనివారం జులై 06, 2024
www.navatelangana.com

మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించిన చరిత్ర బీఆర్ఎస్‌దే...

- మంథని నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జి గీతాబాయి



నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాలు పెట్టించిన చరిత్ర బీఆరెస్ పార్టీదేనని, శ్రీధర్‌బాబు మన్ననలు పొందడానికి మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహం ఏర్పాటు చేశారని మంథని నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జి గీతాబాయి ఎద్దేవా చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాటాడారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహం ఏర్పాటు చేయడం శోచనీయమని అన్నారు. నియోజక వర్గంలో మహనీయుల విగ్రహాలు పెట్టించిన చరిత్ర బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకు దక్కుతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంబేద్కర్, జ్యోతిబాపూలే చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, పీవీ నరసింహారావు లాంటి మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసిన చరిత్ర ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడే శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం లోని గ్రామాల్లో వాడ వాడల శ్రీపాదరావు విగ్రహాలు పెట్టించారని, ఆయనకున్న చరిత్ర ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారిగా కలెక్టర్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-భూపాలపల్లి


జెడ్పీ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పనిచేస్తున్న ఎంపీడీవోల సీనియారిటీ జాబితా అందజేయాలని జెడ్పీ సీఈఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అన్నదానం



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ 100 పడకల ఆస్పత్రిలో మారుమూల ప్రాంతాల నుండి ఆస్పత్రికి వచ్చే నిరుపేదల కోసం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిరోజు సుమారు 250 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేస్తున్నారు. ఉచిత అన్నదాన కార్యక్రమం ప్రారంభించి శుక్రవారం నాటికి 5 నెలలు పూర్తయింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మెన్ అయిలి మారుతి మాట్లాడుతూ... భూపాలపల్లి జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి అనారోగ్యంతో ఆస్పత్రికి వచ్చేవారిని దృష్టిలో ఉంచుకొని ఉచిత భోజనం అందిస్తున్నామని తెలిపారు. మరికొంతమంది నిరుపేదలకు తమ సేవలు అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాదుల సత్యనారాయణ, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకులు నాగుల అరవింద్, జనసేన జిల్లా నాయకులు సనత్‌కుమార్, మారుమూల ప్రాంత మండలానికి చెందిన చైర్మన్ మారుతి, సభ్యులు కష్టనష్టాలకు ఓర్చుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



సూరారం జీపీ గ్రామ సభ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఏ ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ సమావేశం జరిగింది. గ్రామ పంచాయతీతోపాటు, వర్షాకాలం సీజన్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంపై చర్చించారు. గ్రామపంచాయతీ పారిశుధ్య నిర్వహణ ప్రతిరోజు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బండమా అంజలి, గ్రామపంచాయతీ కారోబార్ వంగల రాజమౌళి, గ్రామస్థాయి అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంచినీళ్ల దుర్గయ్యకు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

అన్నారం తాజా మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య మంత్రి శ్రీధర్‌బాబు ఆశీస్సులతో ప్రజాసేవతోపాటు పార్టీకి విధేయుడిగా విశేష కృషి చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన పదవీ విరమణ అనంతరం శుక్రవారం కాళేశ్వరం కెఎస్ఆర్ రెసిడెన్సీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు సన్మానించారు. అనంతరం లేతకారి రాజబాబు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ముందుండి నడిపించడంలో కృషి చేశారని అన్నారు. పదవీ విరమణ పదవికి తప్ప ప్రజాసేవకు కాదని అన్నారు. మరింత రెట్టింపుతో ఉత్సాహంతో ప్రజల మధ్యలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాచర్ల సారయ్య, సురేందర్, ప్రచార కమిటీ అధ్యక్షులు షకిల్, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఫారిద్, యువనాయకులు కొండ్రా శేఖర్‌గౌడ్, లేతకారి అవినాష్ పాల్గొన్నారు.



రూ.1.10లక్షల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బాధిత కుటుంబాలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలువురికి అండగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్‌ఓసీలు ఇప్పిస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ క్రమంలో మండల కేంద్రమైన తాడిచెర్లలోని నీలం రవళి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు మంత్రి దష్టికి తీసు కెళ్లారు. వెంటనే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఎఫ్ఆర్ ద్వారా రూ.1.10 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించి మంత్రి ఆస్పత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు.

సింగరేణి బొగ్గు బ్లాకుల వేలం వెనక్కి తీసుకోవాలి

- వామపక్షాల నాయకులు
- జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ, నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సింగరేణి బచావో నినాదంతో వాపక్ష పార్టీలు సీపీఐ, సీపీఐ(ఎం), ఏఐటీయూసీ, సీఐటీయూ కార్మికులు కలిసి గణేష్ చౌక్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ, మానవహారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముష్క సమ్మయ్య మాట్లాడారు. ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన సింగరేణిని తెలంగాణ ప్రాంతంలో కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని అన్నారు. సింగరేణి జోలికొస్తే సహించేది లేదని, వెంటనే సింగరేణిలో బొగ్గును వెలికి తీసే ప్రక్రియ సింగరేణికి ఇవ్వాలని వేలం వేయొద్దని అన్నారు.



సింగరేణిని కాపాడుకోవడం కోసం పలు దఫాలుగా ఉద్యమాలు కొనసాగిస్తామని అవసరమైతే తెలంగాణ బంద్‌కు కూడా పిలుపునిస్తామని తెలిపారు. దానికోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా తమవంతు బాధ్యతగా నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ, బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డి, వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో సింగరేణి గని కార్మికులు సమ్మె చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మోడీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండంకు వచ్చినప్పుడు ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమని, దొంగ హామీలు ఇచ్చినట్లు చెప్పారు. సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని, కార్మికులకు అండగా ఉంటామని నమ్మబలికి నేడు సింగరేణినే లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వాపక్ష పార్టీలు సీపీఐ, సీపీఐ(ఎం), ఏఐటీయూసీ నాయకులు సోతుకు ప్రవీణ్‌కుమార్, జి శ్రీనివాస్, విజేందర్, క్యాథరాజు సతీష్, రామ్ చందర్, ఆసిఫ్ పాషా, వెలిశెట్టి రాజయ్య, ఆత్కూరి శ్రీకాంత్, దేవేందర్,రవికుమార్, రామ్ చందర్, తాళ్ల పోశం, నేరెళ్ల జోసెఫ్,రమేష్, లావణ్య, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

'నీతి ఆయోగ్' లక్ష్యాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



మండలానికి నీతి ఆయోగ్ కేటాయించిన లక్ష్యాలను నూరుశాతం సాధించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మహాముత్తారం మండలాన్ని నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్‌గా ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం మండలంలో సంపూర్ణతా అభియాన్ కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా ఎంపీడీఓ కార్యాలయంలో వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానవనశాఖ, మహిళ-శిశుసంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అనంతరం ఉదయశ్రీ మహిళా సంఘం చేపట్టిన విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టు పనులను పరిశీలించారు. మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం నుంచి కేజీబీవీ పాఠశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఇన్నోవేషన్ కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి రివాల్వింగ్ ఫండ్ మంజూరు చేయాలని తెలిపారు. జిల్లా ఓడిఎఫ్ ప్లస్ కావాలని పేర్కొన్నారు. మహాముత్తారం, పలిమెల మండలాల సమగ్రాభివృద్ధికి నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించినట్లు తెలిపారు. జులై 4 నుండి సెప్టెంబర్ 30వ తేది వరకు జరుగనున్న ఈ ప్రక్రియలో నీతి ఆయోగ్ కే టాయించిన అన్ని అంశాలను కవర్ చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. అనంతరం మహముత్తారం కేజీబీవీ పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మత్తు పనులు తనిఖీ చేశారు. పనుల్లో వేగం పెంచాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ నేలపై కూర్చొని భోజనం చేశారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్య, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. వానాకాలాన్ని దష్టిలో ఉంచుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. సంక్షేమ శాఖల వసతి గృహాల్లోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని సూచించారు. పాఠశాలల్లో, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాల్లోను, ప్రభుత్వ స్థలాల్లో ఖాళీగా ఉన్న భూముల్లో విరివిగా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.



కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీపీఓ శామ్యూల్, డీపీఓ నారాయణరావు, మహిళా సంక్షేమ అధికారి అవంతిక, డీఆర్‌డీఓ నరేష్, డీఎం హెచ్‌ఓ మధుసూదన్, డీఈఓ రాజేందర్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసిల్దార్, శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యాన వన అధికారి సం జీవరావు, ఆస్పిరేషనల్ ఫెలో గాయత్రి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, సీపీఓ శామ్యూల్, డీఆర్డీఓ నరేష్, డీఎంహెచ్‌ఓ మధుసూదన్, డీపీఓ నారాయణరావు, డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి అవంతిక, డీపీఆర్‌ఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన అధికారి సంజీవరావు, డీపీఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్ తదితరులు ఉన్నారు.

నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



వన మహోత్సవంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయపు మినీ సమావేశపు హాలులో వన మహోత్సవ కార్యక్రమంపై అటవీ, పంచాయతీరాజ్, పోలీస్, విద్య ఆబ్కారీ, హార్టికల్చర్, వ్యవసాయ, ఇరిగేషన్ మైనింగ్, మున్సిపల్, సింగరేణి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 26 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారులు వెంట రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని అన్నారు. రహదారుల వెంబడి మొక్కలు నాటేటప్పుడు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి కుటుం బంలో జరిగే ఏదేని శుభకార్యాలకు తప్పనిసరిగా మొక్కలు నాటే వి ధంగా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని ఆదేశించారు. నాటిన ప్రతి మొక్క సంరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్లాంటేషన్ చేయగానే జియో ట్యాగింగ్ చేయడంతో పాటు టీజీఎఫ్ ఎంఐఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ నర్స రీలు, అటవీ, సింగరేణి సంస్థలో మొక్కలు సమృ ద్ధిగా ఉన్నాయని కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు నాటాలని తెలిపారు. పాఠశాలల్లో పూల మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం స్థలం గుర్తించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. డీఎఫ్‌ఓ వసంత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీఆర్డీఓ నరేష్, డీపీఓ నారాయణరావు, ఉద్యానవనశాఖ అధికారి సంజీవరావు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డీఎస్పీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించింది. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... మండల కేంద్రంలో ఉన్న



ప్రభుత్వ హైస్కూల్‌లో మౌలిక సదుపాయాలు లేవన్నారు. బాయ్స్ హైస్కూల్‌లో అటెండర్ లేదని, వెంటనే నియమించాలన్నారు. 300 మంది విద్యార్థులు ఉన్నారని, వారికి సరిపడా తరగతి గదులు లేవన్నారు. ఉన్న గదులు శిథిలావస్థలో ఉన్నాయని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యా పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మన ఊరు-మనబడి కార్యక్రమం కింద నిర్మించిన డైనింగ్ హాల్ పనులు పూర్తి కాలేదని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

'7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం'

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో ఈ నెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ను విజయవంతం చేయాలని, గ్రామశాఖ అధ్యక్షులు ప్రతి గ్రామంలో జండా కార్యక్రమం నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో అలుపెరుగని ఉద్యమం చేస్తున్న మందకృష్ణ మాదిగపుట్టిన రోజు కార్యక్రమం కూడా జులై 7న నిర్వ హిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, అధికార ప్రతినిధి మంతిని రవి మాదిగ పాల్గొన్నారు.



'వసంత'కు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధి బోర్ల గూడెం తాజా మాజీ ఎంపీటీసీ జాటోత్ వసంత రూప నాయక్ దంపతులను మంథని నియోజక వర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పెద్దపెల్లి తాజా మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు శుక్రవారం సన్మానించారు. అనంతరం పుట్ట మధు పదవీ విరమణ సందర్భంగా సన్మా ఆయనను సన్మానించారు.

చల్ల తిరుపతికి మంత్రి సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవ్‌పూర్ ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి ఎన్‌సీడీసీ అవార్డు అందుకున్న విషయం విధితమే. కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంతీయ కో-ఆపరేటివ్ ఎక్సలెన్స్, మెరిట్-2023 అవార్డుల్లో భాగంగా ఈ అరుదైన గౌరవం లభించింది. శుక్రవారం మంత్రి దుద్ది ళ్ల శ్రీధర్‌బాబు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబప్పు, మండల యూత్ అధ్యక్షులు కటకం అశోక్, తదితరులు పాల్గొన్నారు.





'బడితేల స్వరూప రాజయ్య'కు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన ప్రజా నాయకురాలు మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్యను సింగిల్ విండో వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు,డైరెక్టర్లు వొన్న తిరుపతిరావు, సంగ్గేం రమేష్ అన్నారు. వైస్ ఎంపీపీ పదవీకాలం ముగియడంతో ఆమె నివాసంలో స్వరూపరాజయ్య దంపతులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ డైరెక్టర్లు మాట్లాడారు వైస్ ఎంపీపీగా ఐదేళ్లలో గ్రామ ప్రజలకు అందించిన సేవలు,చేసిన అభివృద్ధి మరువలేనివన్నారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం

భార్యాభర్తల గొడవతో మనస్తాపానికి గురై భర్త ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన రేగొండ మండల పరిధి రావులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. రావులపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన శ్రీధర్(26) రెండు సంవత్సరాల క్రితం ముత్తారం మండలం నిమ్మగుడెంకు చెందిన కల్యాణితో ప్రేమ వివాహమైంది. వారికి ఒక పాప కూడా ఉంది. వృత్తి రీత్యా జేసీబి డ్రైవరైన శ్రీధర్ తన కుటుంబంతో కలిసి మండలంలోని కర్కపల్లి గ్రామంలో డ్రైవర్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, గురువారం రాత్రి భార్యాభర్తలు చిన్న విషయంలో గొడవపడ్డారు. దీంతో మనస్తాపం చెందిన శ్రీధర్ ఇంటి దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అక్రమ అరెస్టులు సరికాదు

నవతెలంగాణ-మహదేవపూర్

ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్, ఎస్ఎఫ్ఐ కాటారం మండల నాయకులు సాగర్‌ను శుక్రవారం ఎలాంటి కారణం లేకుండా కాటారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడారు. అక్రమంగా అరెస్టులు చేసి విద్యార్థి ఉద్యమ పోరాటాలను ఆపలేరని అన్నారు. అక్రమ అరెస్టులు సరికాదని, విద్యా రంగ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు, పోరాటాలు చేస్తామని అన్నారు.

ప్రయివేట్ ఎలక్ట్రీషియన్‌కు గాయాలు

నవతెలంగాణ-గణపురం

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై విద్యుత్ స్తంభంపై నుంచి ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ కిందపడి గాయాలపాలైన ఘటన గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...లక్ష్మారెడ్డిపల్లికి చెందిన ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ రాజిరెడ్డి విద్యుత్ స్తంబం ఎక్కి పనులు చేస్తుండగా విద్యుద్ఘాతానికిగురై కిందపడగా ఎడమకాలు, రెండు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు.

వృద్ధుడి ఆత్మహత్య

నవతెలంగాణ-మహాదేవపూర్

అనారోగ్యంతోపాటు, కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహాదేవపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మహాదేవపూర్ గ్రామానికి చెందిన వృద్ధుడు సుంకరి లక్ష్మీనారాయణ(58) కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని భార్య గొడవల కారణంగా ఆమె తన పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో లక్ష్మీనారాయణ మనస్థాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-గణపురం

బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం టీఎస్‌పీఎస్‌సీ ముట్టడికి పిలుపునివ్వగా స్థానిక ఎస్ఐ మచ్చ సాంబమూర్తి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, నాయకులు భాస్కర్,రజాక్‌ను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మంద మహేష్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

ఆందోళనకు వెళ్తున్న ముగ్గురు బీజేపీ నాయకులు, ఐదుగురు బీఆర్ఎస్ నాయకులను మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలీసులు శుక్రవారం అదుపులో తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఎలాంటి ఘటనలు జరగకుండా అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశామని ఎస్ఐ చక్రపాణి తెలిపారు.



మహిళా శక్తి పథకంతో ఆర్థిక ప్రగతి పెంచాలి

కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పథకంతో మహిళల ఆర్థిక స్థితిగ తులను బలోపేతం చేయాలని నిర్ణయం తీసుకున్నందున అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, లీడ్ బ్యాంక్ మేనేజర్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకం కింద రుణాలను మంజూరు చేసేందుకు చేపట్టబోయే యూనిట్లపై అధికారులకు , బ్యాంకర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మహిళా శక్తి పథకం కింద మహిళలను ఆర్థికంగాబలోపేతం చేసేందుకు మైక్రో ఎంటర్‌ప్రైజెస్ కింద 6990 యూనిట్లు, పాడి పరిశ్రమ అభివద్ధి కింద 6000 యూనిట్లు, పాడి గేదెలు, కోళ్ల పెంపకం కింద 1200 పౌల్ట్రీ యూనిట్లు, ఫుడ్‌ప్రాసెస్ కింద 100యూనిట్లు మంజూరు చేసేందుకు ప్రాధాన్య తనిచ్చి ప్రణాళిక రూపొందించామన్నారు. బ్యాంక్ అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

పాడి పరిశ్రమకు అవకాశాలు మెండుగా ఉన్నందున గేదెల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మార్కెట్లో నాటు కోళ్లకు మంచి డిమాండ్ ఉందని, కోడి పిల్లల తయారీ యూనిట్లను ఎంపిక చేసుకోవాలన్నారు. రుణం పొందేవారు మహిళ శక్తి సంఘంలో సభ్యురాలు అయితే చాలు అని బ్యాంకు రుణాలు పొందేందుకు అర్హత ఉంటుందన్నారు. జిల్లాలో ఇటీవల మహిళలచే యూనిఫామ్ దుస్తులను కుట్టించేందుకు 52 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని విజయవంతంగా చేపడుతున్నారన్నారు. మహిళలు ఆర్థికప్రగతి సాధించేందుకు 125 రకాల యూనిట్లు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ రంగమైన అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్న వారికి అవకాశాలు కల్పించాలని ఆసక్తి ఉన్నవారిని ఎంపికచేస్తే ప్రభుత్వలక్ష్యం నెరవేరుతుందన్నారు. ఒక వారంలోగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర అవగాహనతో రుణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు.

ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి మొగులప్ప, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్, ఏపీడీ శ్రీనివాస్, జిల్లాలోని వివిధ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ ప్రత్యేక అధికారిగా కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ శుక్రవారం జనగామ జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో జెడ్పి సీఈవో అనిల్ కుమార్ నుండి ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన జిల్లా పరిషత్ పాలకవర్గం వచ్చేవరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందన్నారు.

తెలంగాణతల్లి విగ్రహాన్ని తరలించొద్దని రాస్తారోకో



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆవిష్కరణ సిద్ధంగా ఉన్నా విగ్రహంను కాంగ్రెస్ నాయకులు ఇక్కడ కాకుండా వేరే దగ్గర ఆవిష్కరించాలని ఆదికారులకు తెలుపగా విగ్రహంను బుధవారం సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బంది, జెసిబి సహయంతో తొలగిం చాలని అధికారులు ప్రయత్నం చేయగా గ్రామస్తులు అడ్డుకున్నారు . ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి అవమానం జరిగిందని ఉదయాన్నే విగ్రహంకు పాలాభిషేకం చేశారు .అనంతరం ఎంఎడిఓ కార్యాలయం ఎదుట జనగామ సూర్యాపేట జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ , నాయకులు బస్వమల్లేష్, వంగఅర్జున్,కొత్త జెలందర్‌రెడ్డి,ఎల సోమ సుందర్ తదితర ముఖ్య నాయకులు రాస్తారోకో నిర్వహించారు . ఈ సందర్భంగా సిఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు సంఘటన స్థలానికి చేరుకుని బిఆర్ఎస్ నాయకులను ఆదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్ తరలించారు. కామారెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంచిరోజు చూసి బిఆర్ఎస్ ,కాంగ్రెస్ ,ప్రజాసంఘాల ఆవిర్భావం చేసుకుంటామని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి చింత రవి తెలిపారు. ఈ విషయాన్ని రాద్ధాంతం చేయడం వద్దని కోరారు

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్ అనుబంధంగా ఉన్న బాలికవసతి గృహంలో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన చేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి స్వప్న తెలిపారు. వసతి గృహంలో అదనపు వంటమనిషి, నైట్‌వాచ్‌మెన్ ఉమెన్‌ల నియామకానికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ కుక్‌కు 7వ తరగతి ఉత్తీర్ణత, నైట్‌వాచ్ ఉమెన్‌కు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అర్హులైన వారు రెండు పాస్‌ఫోటోలు, ఆధార్‌కార్డు జిరాక్స్, నివాస ధృవీకరణ పత్రం, విద్యార్హతల సర్టిఫికెట్‌లతో నేటి నుండి 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు వసతి గృహంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. వేతనాలు అదనపు వంటమనిషికి రూ.6500లు, నైట్ వాచ్ ఉమెన్‌కు రూ.8710లు చెల్లించడం జరుగుతుందని మరిన్ని వివరాలకు 8897610204, 7680946734 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

నేడు సదరం క్యాంపు స్లాట్ల బుకింగ్ : డీఆర్‌డీవో మొగులప్ప

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వివిధ రకాలైన వికలాంగులకు ధ్రువీకరణ పత్రాల జారీకి నేడు సదరం క్యాంపుల కోసం స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ అధికారి మొగులప్ప మంగళవారం తెలిపారు. సదరం స్లాట్లను బుక్ చేసుకున్న వారికి కింద తేదీలలో జిల్లా జనరల్ ఆస్పత్రిలో ప్రత్యేకంగా క్యాంపులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జులై 9న నిర్వహించే క్యాంపులో ఆర్థో కొత్తవి 40, రెన్యూవల్ 20, జులై 11న నిర్వహించే క్యాంపులో ఆర్థో కొత్తవి 40, రెన్యూవల్ 20, జులై 16 నిర్వహించే క్యాంపులో ఆర్థో కొత్తవి 50, రెన్యూవల్ 10, 18న నిర్వహించే క్యాంపులో ఆర్థో కొత్తవి 50, రెన్యూవల్ 10, 23న నిర్వహించే క్యాంపులో ఆర్థో కొత్తవి 50, రెన్యూవల్ 10, జూలై 25న నిర్వహించే క్యాంపులో (చెవిటి) కొత్తవి 40, రెన్యూవల్ 20, అదే రోజు నిర్వహించే క్యాంపులో (మానసిక) కొత్తవి 20, రెన్యూవల్ 15, 26న నిర్వహించే క్యాంపులో (విజువల్) కొత్తవి 35, రెన్యూవల్ 5, జిల్లాలోని మీసేవ కేంద్రాల్లో కేవలం రూ.35లు చెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు.

మీ సేవలో అర్హులైన వికలాంగులు దరఖాస్తు చేసుకున్నవారు డాక్టరు రిపోర్టర్లతో ఆధార్ కార్డు, ఒక ఫోటో, మీసేవ రసీదుతో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆయా తేదీల్లో హాజరు కావాలని కోరారు.

ఇంటి నెంబర్లు వేసి మౌలిక సదుపాయాలు కల్పించాలి

సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ధర్నా

నవతెలంగాణ-జనగామ

మూడో విడత ఇందిరమ్మ స్థలంలో (వీరనారి ఐలమ్మ నగర్) ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదల ఇండ్లకు ఇంటి నెంబర్లు వేసి మౌలిక వసతులు కల్పించాలని జనగామ మున్సిపల్ కార్యాలయం ఎదుట లబ్ధిదారులు సిపిఎం పట్టణకమిటీ ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు. కార్యాలయం ఎదుట లబ్ధిదారులు బైఠాయించి పెద్ద ఎత్తున నినాదం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొనిమాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2012-13లో పట్టాలి ఇచ్చి ఇళ్ల స్థలాలను చూపించలేదన్నారు. అనంతరం ఇందిరమ్మ మూడో విడత ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా బాణాపురం స్థలంలోని ఇండ్లునిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో ఇండ్ల నిర్మాణం కాకుండానే అధికారులు చేతులెత్తేసారన్నారు.లబ్ధిదారులు వారి వారి చోరవతో పూర్తిచేసుకొని అందులో నివాసం ఉంటున్నారన్నారు. పేద ప్రజలను నిర్లక్ష్యం చేసిన టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం



వహించకుండా పేదలకు ఇంటి నెంబర్లు వేసి అక్కడ సీసీ రోడ్, అంతర్గత డ్రైనేజీ, కరెంటుసౌకర్యం వంటి మౌలిక వసతులు కల్పించి పేదలకు న్యాయం చేయాలని అన్నారు. లేకపోతే రాబోయే రోజులలో ప్రజలందరినీ సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఈ.అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, ఎండి.దస్తగిరి, పాము కష్ణమూర్తి, ఇందిరమ్మ ఇండ్ల అధ్యక్షులు కళ్యాణంలింగం,పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట



మల్లయ్య, పందిళ్ళ కళ్యాణి, పాము శ్రీకాంత్, నాయకులు ఎండి.గౌసియా, మున్సిపట్ల జయ, ఎర్ర రజిత, బండ సౌందర్య, ఎండి.నాజియా, భాగ్య, కొమ్మగళ్ళ మనీ, కొన్నే శాంత, సిలివేరి ఉపేందర్, సుధాకర్, బైరు బబు, వెంగలదాసు కుమార్, అండాలు, నాగమణి, భవాని, కరుణ, గుండు శశిరేక, సంతోషిని, మల రమాదేవి, రజియా తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిష నర్ పి.వెంకటేశ్వర్లుకూ వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది.

ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి

కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆదేశించారు. శుక్రవారం సమీకత జిల్లా అధికారుల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యాలయాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కార్యాలయాల ఆవరణ, ఛాంబర్‌లను పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. కార్యాలయంలో ఉన్న మరుగుదొడ్లలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచాలని, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అహ్లాదకర వాతావరణం కొరకు గాలి వెలుతురు వచ్చేవిధంగా కార్యాలయంను ఏర్పాటు చేసుకోవాలని మొక్కలతో ఉన్న కుండీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. 2వ ఫ్లోర్ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. అధికారులు పరిశుభ్రతపై ప్రతిరోజు దష్టిసారించాలన్నారు. 2వ ఫ్లోర్ లో ఉన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదురుగా నీటి నిల్వపై స్పందిస్తూ రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులను తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని సందర్శించి పాత పేపర్లను తీసివేయాలని, పనిచేయని సామాగ్రిని స్టోర్ రూమ్‌కు



తరలించాలన్నారు. లిఫ్ట్ పనిచేసేలా మరమ్మతుల కొరకు సంబంధిత కంపెనీ వారికి సమాచారం పంపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న జాతీయ పతాకం స్తంభాన్ని పరిశీలిస్తూ వెంటనే జాతీయ పతాకం ఏర్పాటు చేయించాలని ఏవో రవీందర్‌ను ఆదేశించారు. కలెక్టరేట్ పరిశుభ్రతలో అధికారులందరూ బాధ్యతతో పరిశుభ్రతను చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట ఏవో రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-నర్మెట్ట



ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందిన సంఘటన నర్మెట్ట మండలం కన్నెబోయినగూడెంలో జరిగింది. ఎస్ఐ శ్రీకాంత్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కన్నెబోయిన గూడెం గ్రామానికి చెందిన బిచ్చుల ప్రమీల (50) అనే మహిళ గ్రామంలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన మహిళా సంఘం సమావేశానికి హాజరై రాత్రి 9.30 గంటల సమయంలో కాలినడకన ఇంటికి వస్తుంది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన దిండిగాల గణేష్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై అతివేగంగా అజాగ్రత్తగా ఎదురుగా వచ్చి ప్రమీలను ఢీకొట్టడంతో తల, ఛాతికి బలమైన గాయాలు కాగా కుడిచేయి, రెండుకాళ్లు విరిగిపోయాయి. దీంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి హుటాహుటిన ఉప్పల్‌లోని ఆధిత్య ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. మృతురాలి భర్త సిద్ధయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యూపీఎస్‌సీ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేపట్టే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్‌లో అందించే ఉచిత శిక్షణలో ప్రవేశాలకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగుల నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీస్టడీ సర్కిల్, జనగామజిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. దయానందరాణి మంగళవారం తెలిపారు. ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించరాదని పేర్కొన్నారు. తెలంగాణ స్టడీ సర్కిల్ వెబ్‌సైట్‌లో ఈనెల 10 వరకు దరఖాస్తులు చేసుకోవాలని అర్హులైన అభ్యర్థులకు జులై 21న ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలో పొందిన మెరిట్ మార్కుల ప్రాతిపదికన అర్హులైన అభ్యర్థులకు ప్రవేశాలు కల్పిస్తారన్నారు. ఎంపికైన వారికి హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ఎస్సీస్టడీ సర్కిల్లో సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు పది నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తారన్నారు. మరిన్ని వివరాలకు తమకార్యాలయంలో, 9492880366 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పదవీ విరమణ పొందిన ప్రజాప్రతినిధులు అభివృద్ధికి సహకరించాలి

ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో జెడ్పీ సీఈవో అనిల్ కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివద్ధికి సహకరించాలని జెడ్పి సీఈఓ కన్నా అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల మాంగళ్య ఫంక్షన్ హాల్ లో ఎంపీడీవో రాములు అధ్యక్షతన తాజా మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కో-ఆప్షన్ ఎండి.మదార్‌తో పాటు ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి డిఆర్‌డిఓ పిడి మొగులప్పతో కలిసి హాజరై వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతోనే ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో తాజా మాజీ ప్రజా పతినిధులు భాగస్వాములు కావాలని సూచించారు. తాజా మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పదవీకాలం అభివద్ధితో తప్తినిచ్చిందన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల కోసం ప్రజల మధ్య ఉంటామన్నారు. తాజా మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా జీవితంలో పదవులు శాశ్వతం కాదని, ప్రజల కోసమే పనిచేస్తామని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు కోసం సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, మాజీవైస్ ఎంపీపీ ధార శారద, తాజా



మాజీ ఎంపీటీసీలు మాటూరి యాకయ్య, కమ్మగాని పుష్పలీల, ఎడవెల్లి పురుషోత్తం, బానోతు చత్రు నాయక్, చెరిపెల్లి రాజేశ్వరి, కొడిశాల యాదగిరి, మడిపెల్లి కౌసల్య, బెల్లి సోమయ్య, పుస్కూరి కళింగరావు, బొమ్మగాని మానస, గుగులోతు వసంత, మంద వీరలక్ష్మి, లావుడియా లలిత, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.సర్వర్ ఖాన్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తో పాటు గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా పతినిధులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లయన్స్ క్లబ్ ప్రతినిధి జిల్లా శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మిలీనియం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆసుపత్రిలో అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు గాదే నర్సింలు మాట్లాడుతూ క్లబ్ సభ్యులు ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజులలో అనాథలకు ఏదో విధంగా సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి బండ బిక్షపతి, పూర్వ రీజియన్ చైర్మన్లు ఏనుగు నర్సిరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, క్లబ్ ప్రతినిధులు కామని శ్రీనివాస్ బాబా, గాదె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ పట్టా దరఖాస్తును తిరస్కరించాలి

నవతెలంగాణ-తరిగొప్పుల

తనకు చెందినటువంటి వ్యవసాయభూమిని అక్రమంగా పట్టా చేసుకునేందుకు పెట్టుకున్న దరఖాస్తును జిల్లా కలెక్టర్ తిరస్కరించి తమకు న్యాయం చేయాలని మండలకేంద్రానికి చెందిన ఎర్రవెల్లి దేవకప కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన తన పేరున మండల కేంద్రం శివారులో సర్వేనంబర్ 508/బి1లో 0.1900, సర్వేనంబర్ 558/ఏ/అలో 0.1900 గుంటల వ్యవసాయ భూమి ఉండగా ఆ భూమిని తనకు వరసకు మామ అయిన బండ బిక్షపతి అక్రమంగా పట్టా చేసుకునేందుకు యాటెల్లి సుదర్శనం, డీలర్ సామెలు, ఎర్రవెల్లి సిద్ధయ్యలతో చేతులు కలిపి తన వద్ద పట్టా హక్కు సంబంధించిన జిరాక్సులను తనకు తెలియకుండా ఏమార్చి తీసుకువెళ్లారని ఆవేదన వ్యక్తం చేసింది. ఆ జిరాక్సులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని



తెలిపింది. తనకు న్యాయం చేయాలని అక్రమంగా పట్టా చేసుకునేందుకు ప్రయత్నించి బండి బిక్షపతిపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

మురుగుకాలువ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండల కేంద్రంలోని వార్డు లో కాంగ్రెస్ నాయకులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎంపిటిసి గన్ను నర్సింహులు శుక్రవారం మురుగుకాలువ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రూ.4లక్షలు, గ్రామ పంచాయితీ నిధులనుంచి రూ.2.5 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో మురుగు కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సహకార రైతులకు దశాబ్ది డిపాజిట్ పథకం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



సహకార రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకాన్ని ప్రారంభించినట్లు డీసీసీబీ ఏజీఎం బోడ రాజు, డీసీసీబీ మేనేజర్ మహబూబ్‌బీ తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని సహకార కేంద్ర బ్యాంకులో డిపాజిట్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకానికి ఏడాదికి 8.10శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకంలో వడ్డీని 3 నెలలు, 6 నెలలు, 12 నెలలకు ఒకసారి చెల్లించుకునే సదుపాయం ఉందన్నారు. రైతులు, ఖాతాదారులు ఈ డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు సూపర్ వైజర్ క్రిష్ణ కాంత్, ఫయాజ్ న్నిసా బేగం, అజయ్, వెంకట్ రమణ, పాక్స్ సీఈఓ ముగ్దూం అలీ, వెంకటేష్, సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకుల బైండోవర్

నవతెలంగాణ-లింగాలఘనపురం

రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని , జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ బీజేవైఎం రాష్ట్ర కమిటి పిలుపుమేరకు జనగామ కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం లో భాగంగా ముందస్తుగా శుక్రవారం లింగాలగణపురం పోలీస్ స్టేషన్లో లింగాల గణపురం నాయకులను బీజేవైఎం మండల అధ్యక్షుడు కుమ్మరాజు సందీప్, జుట్టు యాకేష్, లింగాల ఆదిత్యలను బైండ్ ఓవర్ చేయడం జరిగింది.

సంక్షేమ వసతి గృహాల్లో వార్డెన్‌లను నియమించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రభుత్వ సంక్షేమ వసతి గహాల్లో పర్మినెంట్ వార్డెన్ లను నియమించాలని బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి డిమాండ్ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలబాలికల వసతి గహాల్లో పర్మినెంట్ వార్డెన్ లను నియమించేలా ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్ళాలని కోరారు. ప్రభుత్వ వసతిగహాల్లో పర్మినెంట్ వార్డెన్ లేక, ఇంచార్జి వార్డెన్ లతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉండాల్సిన బాధ్యత వార్డెన్ లకు ఉంటుందని గుర్తు చేశారు. ప్రస్తుతమున్న ఇంచార్జి వార్డెన్ లు వసతి గహాలకు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో తెలియక తాము ఎదుర్కొంటున్న సమస్యలు ఎవరికి చెప్పుకోలేక, నానా అవస్థలు పడుతున్నారన్నారు. అంతేగాకుండా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వార్డెన్ లదే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. డివిజన్ వ్యాప్తంగా వసతి గహాల్లోని విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉండాల్సిన వార్డెన్ లు అదనపు బాధ్యతలు మూలంగా ఇంచార్జి వసతి గహాలను వదిలేశారని, వారి పర్మినెంట్ వసతి గహాలకే ఎక్కువ సమయం కేటాయించడం వలన ఇంచార్జి వసతి గహాలకు వెళ్లే పరిస్థితి లేదన్నారు.

తద్వారా విద్యార్థులకు సక్రమంగా మెనూ అందకపోవడం లేదని విద్యార్థుల ఆలనాపాలనా చూసే పరిస్థితి లేదని, విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించక పోవడంతో వసతి గహంలోని విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలోతు రోహిత్, తదితరులు పాల్గొన్నారు.



రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేపట్టాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలం తహసిల్దార్‌కి ఎంసీపీఐ(యూ) ఎఐసీటీయూ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, చేర్పులు మార్పుల నిమిత్తం డిలీట్ చేసుకున్న వారికి ఆవిధంగా నమోదు కావడం లేవని అనేకమంది ఇబ్బందులు పడుతున్నందునటువంటి ఇబ్బందులు తొలగించే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. . ఈ సందర్భంగా ఎంసీపీఐయూ పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని అనేకమంది పేద ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన్నారు.ప్రభుత్వ పథకాలు రావాలన్నా రేషన్ బియ్యం తదితర సరుకులు రావాలన్నా రేషన్ కార్డు ప్రధానం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆ విధమైన చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా రేషన్ కార్డులలో చేర్పులు మార్పులు నిమిత్తమని డిలీట్ చేసుకున్నవారు ఆయా ప్రాంతాలకు బదిలీ కాకుండా అలాగే ఉండిపోతున్నాయని ప్రభుత్వం చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆయన అన్నారు. సమస్యల సాధన కొరకు దశలవారీగా పోరాటాలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.సూరయ్య, డి.రమేష్ ఎస్.మల్లయ్య ఏ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వేర్పుల రమీల ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలి: సీపీఎం

నవతెలంగాణ-మహబూబాబాద్

పేదల పక్షాన నిరంతరం పోరాడిన సీపీఎం పార్టీ మహిళా శాఖ కార్యదర్శి, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు వేర్పుల రమీల ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య కోరారు వేల్పుల రమీలా ప్రథమ వర్ధంతి సభ స్థానిక 30 వ వార్డు లోని హనుమంతరావు నగర్ కాలనీలో మాజీ వార్డ్ కౌన్సిలర్ , అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం మానుకోట పట్టణ కార్యదర్శి చాగంటి భాగ్యమ్మ అధ్యక్షతన జరిగింది, ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఎం పార్టీ మానుకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సోమయ్య మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో, స్థానిక 30 వార్డులో సీపీఎం పార్టీ బలోపేతానికి తన స్థాయిలో కృషి చేశారన్నారు, సొంత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చేదన్నారు. 30 వార్డులోని మహిళలందరిని సమీకరించి మహిళా సంఘాల్లో సభ్యురాలుగా చేర్పిందన్నారు, సీపీఎం పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు, వేర్పుల రమిల ఆశయ సాధన కోసం ప్రతి సీపీఎం పార్టీ సభ్యులు కంకణ బద్ధులై, వే ర్పుల రమీల ఆశయాన్ని ముందుకు తీసుకుపోవాలని కోరారు, ఈకార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు గాడి పెల్లి ప్రమీల, సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు సూర్ణపు సావిత్రి, కోటి రమాదేవి, సీపీఎం శాఖ కార్యదర్శి వీరనేని సుధాకర్, వేమూరి సర్వయ్య, గూగులోత్ భద్రమ్మ గుండా ఉపేంద్ర, ముత్యాల దుర్గమ్మ, బోడ శంకర్, తవటం రాము, గుర్రాల చింటూ, అంబాల రేణుక, వంకాయల పార్వతి,, కొమురె రమేష్, ఇటుకాల సునీత, తిరుపెల్లి యాకమ్మ, ప్రమీల కుమారుడు వేర్పుల అనిల్, తుడుం బాబు, మచ్చ వెంకన్నలు పాల్గొన్నారు.

పోడు భూముల రైతులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-గూడూరు



పోడు భూముల పట్టాల పంపిణీలో జరిగిన అక్రమాలపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే లబ్ధిదారులకు పట్టాలు అందించి రైతుబంధు వర్తించేలా కృషి చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కొట్టెం అచ్చన్న. అధ్యక్షతన పోడు రైతులతో సమావేశమయ్యారు ఈసందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మాట్లాడుతూ జిల్లాలోని వివిధ గ్రామాలలో పోడు వ్యవసాయం సాగు చేసుకుంటున్న రైతులు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పోడు పట్టాల కోసం అర్జీలు పెట్టుకొని భూములను సర్వే చేయించుకున్న తరువాత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాలలో అనేక తప్పులు జరిగి పోడు రైతులు నేటి వరకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించుకునే మార్గాలు ఉన్నప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోకుండా పోడు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి ఉన్నదని నేటి వరకు కూడా పోడు పట్టాలు అందకుండా వాటికి రైతుబంధు వర్తించకుండా పోడు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2006 వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో రైతులకు పంపిణీ చేసిన అటవీ హక్కుల పోడు పట్టాలను మచ్చర్ల గ్రామంలో సుమారు 20 మంది పోడు రైతుల పాత పట్టాలను ఊడదీసి టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన పోడు పట్టాలను కూడా రైతులకు రాకుండా అన్యాయం చేశారని వచ్చిన పట్టాలను కూడా లబ్ధిదారులకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు వెంటనే ఈ సమస్యను సంబంధిత జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టి పోడు రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు . లేనియెడల సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కొట్టెం అచ్చన్న, గజ్జి లింగన్న, అడ్డూరి వెంకన్న, కాడబోయిన నరసయ్య, వజ్జ సమ్మయ్య సనప వెంకన్న రామనాథం, యాకయ్య, పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి.కొట్టెం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కమిషనర్ పి.శాంతి కుమార్ తో కలిసి మెయిన్ రోడ్ పై నిర్మిస్తున్న కాల్వల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే లో సెంటర్ నుండి అటు 50 ఫీట్లు, ఇటు 50 ఫీట్లు కాల్వ నిర్మాణ కొలతలు అధికారులు వేయడం జరిగిందన్నారు. పాలకేంద్రం నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు 50 ఫీట్ల మీదనే నిర్మాణం చేపడుతున్నామని ఎవరు కూడా వదంతులు నమ్మవద్దని పట్టణ ప్రజలందరూ పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఒక దగ్గర 48 ఫీట్లు ఒక దగ్గర 50 ఫీట్లు నిర్మాణం చేపడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని టౌన్ ప్లానింగ్ అధికారులు మార్కింగ్ చేసిన 50 ఫీట్ల వరకు కాల్వ నిర్మాణం చేపట్టాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎవరు కూడా 48 ఫీట్లు 47 ఫీట్లలో నిర్మాణం చేపట్టాలని సదరు కాంట్రాక్టర్ పై ఒత్తిడి తీసుకురావద్దన్నారు. అలా ఎవరైనా చేసినట్లయితే పబ్లిక్ హెల్త్ డిఈ, ఈఈ పర్యవేక్షణ చేసి కమిషనర్‌కి నివేదిక అందజేయాలన్నారు. పట్టణ ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దన్నారు. పట్టణ ప్రజలందరూ పట్టణాభివృద్ధికి భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్ గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, నాయకులు దొంగరి శంకర్, జై సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులంతా ఈనెల 9న సీత్లా భవాని పండుగను జరపాలి

నవతెలంగాణ-మరిపెడ



బంజార గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్లా భవాని (దాటుడు) పండుగను వేర్వేరు తేదీల్లో కాకుండా గిరిజనులందరూ ఈ నెల 9 మంగళవారం నాడు జరుపుకుని జాతి ఐక్యతను చాటుదామని లంబాడీల ఐక్యవేదిక (లైవ్) మరిపెడ మండల కోఆర్డినేటర్ గుగులోతు దేవేందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం, ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకతని, గిరిజనుల కట్టు బొట్టు, వేశధారణ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రమైనయన్నారు. అదేవిధంగా పండుగల సందర్భంగా పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుందన్నారు. ఏడుగురు అమ్మవార్లు కాళికమాత, తులజ భవాని, మేరమ్మ యాడి (జగదాంబమాత), సీతమ్మమాత, మంత్రాల్మాత, హింగ్లాజ్మాత, ద్వాల్ అంగల్ యాడీలను కొలువు దీర్చి పంట పైర్లు, పశు సంపద బాగుండాలని ఆషాడమాసం శుక్లపక్షం మొదటి లేదా రెండవ మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా సీత్లా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. అయితే అలాకాకుండా శుక్లపక్షం (చాందని రాత్) మొదటి రోజున సీత్లా పండుగను రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులంతా ఒక్కటై ఒకే సారి జరుపుకుని గిరిజన జాతి ఐక్యమత్యాన్ని చాటాలని ఆయన కోరారు.

సమస్యల పరిష్కారానికై కృషి చేయాలి



- కార్మిక వర్గ పోరాటాలను ఉధృతం చేయాలి..
- రెండవ రోజు శిక్షణ శిబిరంలో..
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జి.నాగయ్య

నవతెలంగాణ -కేసముద్రంరూరల్

కార్మిక వర్గ పోరాటలను ఉధృతం చేయాలని, కార్మిక వర్గ సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, జి.నాగయ్యలు అన్నారు. శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో హరహర గార్డెన్‌లో రెండో రోజు సీపీఎం రాజకీయ శిక్షణ శిబిరాలు సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు గుణగంటి రాజన్న అధ్యక్షతన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్.వీరయ్య జి.నాగయ్యలు మాట్లాడుతూ అంగన్‌వాడీలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం కొత్తగా ఆశాలకు పరీక్ష నిర్వహించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రద్దు చేసుకోవాలని, పేదలకు పైసా ఖర్చు లేకుండా పట్టాలు ఇవ్వాలని, గుడిసె వాసులపైఅక్రమ కేసులను రద్దు చేయాలి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు నెలల కాలంలో అంగన్‌వాడీల ఆశాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తప్పుతోవ పట్టిస్తుందని, గత ఎన్నికల ముందు అంగన్‌వాడీడీలు సమ్మె చేస్తున్న విషయం కాంగ్రెస్‌కు తెలిసిందే. అంగన్‌వాడీల పదవి విరమణ బెనిఫిట్స్‌పై సమ్మె చేస్తుండగా గత ప్రభుత్వం కొన్ని వాగ్దానాలు చేసింది. ఆ సమయంలో ఎన్నికలు వచ్చాయి. కాని జీవో రూపంలో అమలు కాలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ సమ్మెను కార్మికుల కోరికలను పక్కనపెట్టి అధికారులు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎలాంటి జీవో ఇచ్చిందో అలాంటి విధానాన్ని ఈ ప్రభుత్వం జూలై 1 నుండి అవలంభిస్తుందన్నారు. అంగన్‌వాడీలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, 20 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వరకు పని చేసి పదవి విరమణ సమయంలో కనీసం భద్రత కోరుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. కొత్త ప్రభుత్వం అంగన్‌వాడీలతో చర్చించి నిర్ణయం మార్చాలి లేదా గత ప్రభుత్వం చేసిన మంత్రి చేసిన జీవోను అనుసరించాలి. అధికార తీరు మారాలని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు.ఎన్నికల ముందు పేదలకు గుడిసెలు, పట్టాలు ఇవ్వాలని మూడు నెలల కాలంలో 19 జిల్లాలో లక్షలాదిమంది పేదలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని పట్టాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం పేదలకు పట్టాలు ఇచ్చే క్రమంలో పైసా ఖర్చు లేకుండా పట్టాలు ఇస్తే నష్టమేమిటన్నారు. మహబూబాబాద్, హనుమకొండ జనగామ, జగిత్యాల, చెన్నూరు ప్రాంతాలలో వేలాది గుడిసెలు ధ్వంసం చేశారని, గుడిసెల వాసులపై అనేక రకాలైనటువంటి కేసులను కొట్టివేయాలని, పైసా ఖర్చు లేకుండా పట్టాలు ఇవ్వాలని, తక్షణమే పట్టాలిచ్చి పేదలను ఆదుకోవాలని, గుడిసెవాసులపై పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రుల సమావేశం జరగనుంది. రాష్ట్ర విభజన అయిన పది సంవత్సరాల తర్వాత ఇద్దరు ముఖ్యమంత్రులు సమావేశం జరుగుతుందని, చట్టబద్ధమైన విభజన హామీలు తక్షణమే అమలు చేయాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వంచే రెండు రాష్ట్రాలకు సంబంధించిన హామీలను అమలు చేయాలి. భద్రాచలం ప్రాంతంలో ఉన్న గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక మంచి మార్గం చూపించాలని, ఆ గ్రామాల అభివృద్ధి చేయడంలో ఇద్దరు ముఖ్యమంత్రులు మంచి ఆలోచన చేసి అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని, గిరిజన యూనివర్సిటీని కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకురావాలని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణకు రావలసిన విభజన హక్కులను కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదెల శ్రీనివాస్, జిల్లా నాయకులు మార్తినేని పాపారావు , అల్వాల వీరయ్య, జిల్లా నాయకులు మండ రాజన్న, కందునూరు శ్రీనివాస్ సమ్మెట యాజమాల కుంట ఉపేందర్, గాడి పెల్లి ప్రేమ, కుర్ర మహేష్ గునుగంటి మోహన్, హరినాయక్, బొల్లం అశోక్, దుడ్డేల రామ్మూర్తి, సీతారాం నాయక్, జిల్లా భవన నిర్మాణ కార్మిక నాయకులు తాడబోయిన శ్రీశైలం, భాగ్యమ్మ మండల నాయకులు మోడం వెంకటేశ్వర్లు, చాగంటి కిషన్ జయరాజ్, దుండి వెంకన్న, నక్క, సైదులు కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

- కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1272 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది సిబ్బందికి సుమారు 10నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు ఇవ్వాలన్నారు. గత 10నెలలుగా వేతనాలు అందక గ్రామపంచాయతీ సిబ్బంది అష్టకష్టాలు పడుతున్నారని, అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల పాలవుతున్న గ్రామపంచాయతీ కార్మికులు దిక్కుతోచక పని వదిలేసి పట్టణాలకు పారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీపర్పస్ జీవో 51 ని సవరించి జనాభా ప్రాతిపదికన నూతన కార్మికులను నియమించాలన్నారు. ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ కార్మిక



కుటుంబాలను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయి పడ్డ జీపీ కార్మికుల వేతనాలు అందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో (ఐఎఫ్‌టీయూ)మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియా బీకు, యూనియన్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి మల్లేష్, కుమార్, మధుకర్ వెంకన్న, ప్రభాకర్ మల్లేష్, లక్ష్మి వెంకటమ్మలు పాల్గొన్నారు.

బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలి



- తహసీల్దార్ కార్యాలయం ఎదుట వామపక్ష పార్టీల ధర్నా


నవతెలంగాణ-మహబూబాబాద్

బొగ్గు గనుల వేలాన్ని ఉపసంహరించాలని, బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. శుక్రవారం సీపీఐ, సీపీఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథాల ఆధ్వర్యంలో బొగ్గు గనులను వేలం వేసే ప్రక్రియను వెంటనే ఉపసంహరించాలని, సింగరేణికే బొగ్గు గనులను కేటాయించాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి, న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హెచ్. లింగ్యా, ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి లు మాట్లాడుతూ వేలాన్ని వెంటనే ఆపాలన్నారు. బిజెపి ప్రభుత్వం బొగ్గు గనులను ఆదాని, అంబానీలకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తుందన్నారు మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తీరు మారలేదన్నారు తెలంగాణ రాష్ట్రంలో స్వయానా బొగ్గు గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి ఉన్నా కూడా ఈ చర్యలు సిగ్గుచేటన్నారు. కిషన్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలన్నారు, తెలంగాణలో ఎనిమిది మంది బిజెపి పార్లమెంట్ సభ్యులను గెలిపిస్తే బిజెపి ప్రభుత్వం చేసే పనులు ఇవాఅని దుయ్యబట్టారు. బొగ్గు గనులు సింగరేణికే సొంతమన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చర్యలు వెంటనే ఆపాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కూడా బొగ్గు గనుల వేలంపై కఠినంగా పోరాడాలన్నారు, ఈ వేలం పాట వలన రాబోతున్న కాలంలో తెలంగాణ సింగరేణి కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో పునరావతం కాకుండా ఉద్యమాలు చేస్తామని పిలుపునిచ్చారు. బొగ్గువేలాన్ని ఆపకుంటే వాముపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాబోవుతున్నటువంటి కాలంలో మిలిటెంట్ పోరాటాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఈ ఆందోళన కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు బి.అజయ్ సారధిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, పర్వత కోటేష్, సామ పాపయ్య, ముంజంపల్లి వీరన్న, పైండ్ల యాకయ్య, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, వరిపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీల ఏర్పాటు లేనట్టేనా..?

- రద్దయిన తొర్రూరు మార్కెట్ పాలకవర్గం
- వరుస ఎన్నికలతో నూతన కమిటీల ఏర్పాటులో జాప్యం
- ఆశావాహుల ఎదురుచూపులు

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాలు రద్దయ్యాయి. పాలకుర్తి ని యోజకవర్గంలోని తొర్రూరు, కొడకండ్ల, పాలకుర్తి మూడు వ్యవసాయ మార్కె ట్‌లు ఉన్నాయి. నూతనంగా ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే పాత పాలకవర్గాలను రద్దు చేసింది. తర్వాత రాష్ట్రంలో పలు ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మరల నూతన పాలకవర్గాలను ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ఎన్నికల కోడ్ ముగిసింది. గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి అవకాశాలు దక్కని నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ పదవులు వస్తాయని ఆశతో ఉన్నారు.

నియోజకవర్గంలో మూడు మార్కెట్లు..

పాలకుర్తి నియోజకవర్గం లో మూడు వ్యవసాయ మార్కెట్ లు ఉన్నాయి. గతంలో 2014కు ముందు ఉన్న కాంగ్రెస్ పార్టీ హయాంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ల పదవీకాలం రెండు సంవత్సరాలు ఉండేది. కానీ తర్వాత ఏర్పడ్డ టిఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా మార్కెట్ కమిటీల పదవీ కాలాన్ని సంవత్సరానికి కుదించింది. దీంతోపాటు కమిటీ పాలకవర్గాల నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్ట సవరణ చేసింది. మళ్లీ మార్కెట్ కమిటీ పదవీ కాలాన్ని రెండేళ్లకు పెంచింది. అయితే ప్రస్తుతం తొర్రూరు మార్కెట్ కమిటీ ఓసి జనరల్, కొడకండ్ల మార్కెట్ కమిటీ ఎస్సీ మహిళ, పాలకుర్తి మార్కెట్ కమిటీ ఎస్టీ మహిళగా రిజర్వేషన్లు ఉన్నాయి.ఇప్పుడు ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఇవే రిజర్వేషన్లు అమలు చేస్తుందా? లేదా? అనే ఉత్కంఠత నెలకొంది. పదవుల కోసం కాంగ్రెస్ నాయకులు స్థానిక శాసన సభ్యురాలు, ఇతర ముఖ్య నాయకులను, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులను కలుస్తున్నారు. పార్టీ గెలుపు కోసం ప్రయత్నం చేసిన పలువురు నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల పదవుల కోసం పోటీపడుతున్నారు. తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో తొర్రూరు, నర్సింలపేట, దంతాలపల్లి, నెల్లికుదురు మండలాలు ఉన్నాయి. కొడకండ్ల మార్కెట్ కమిటీ పరిధిలో కొడకండ్ల, దేవరుప్పల, పెద్ద వంగర మండలాలు ఉన్నాయి. ఇక పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో పాలకుర్తి మండలం ఉంది. గతంలో పాలకుర్తి మండలం కొడకండ్ల మార్కెట్ కమిటీ పరిధిలో ఉండేది. 2018 లో కొడకండ్ల మార్కెట్ నుండి విడిపోయి పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ ప్రత్యేకంగా ఏర్పడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నామినేటెడ్ పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నియోజకవర్గం లో పదవులు ఆశిస్తున్న నాయకులు అధినాయకత్వాన్ని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు..

ఎస్.నిరంజన్, కార్యదర్శి, మార్కెట్ కమిటీ తొర్రూరు

మార్కెట్ పాలకవర్గ చైర్మన్, డైరెక్టర్ల రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం ఆదేశాలు వచ్చిన వెంటనే పాలకవర్గ నియామకాల ప్రక్రియను ప్రారంభిస్తాం.

గుడుంబా నిర్మూలనకు కృషి.. స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా త్వరలో చూడబోతున్నామని జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ అన్నారు గత నెల రోజులుగా పోలీసులు వరుసగా నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలపై దాడులు వివరాలను ఒక ప్రకటనలో తెలిపారు మహబూబాబాద్ జిల్లాలో గుడుంబా తయారీని నిరోధించి ప్రజలను కాపాడడం కోసం నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు జిల్లావ్యాప్తంగా పోలీసు యంత్రాంగం ప్రతిరోజు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సిబ్బంది వరుస దాడులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడులలో జిల్లా పరిధిలో 31 కేసులు నమోదు చేశామన్నారు .అలాగే 287 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, నల్ల బెల్లం 210 కేజీలు, 5240 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు..జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో డిఎస్పీలు, సీఐలు , ఎస్.ఐలు సిబ్బంది కలిపి 126 మంది పాల్గొన్నారన్నారు.

కల్తీ కల్లు తాగి మృతిచెందారు.. వార్తల్లో వాస్తవం లేదు..

- అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ మరణించారు
- మీడియా సమావేశంలో ..

ఎక్సైజ్ వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ అంజన్‌రావు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్ పరిధిలోని నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామంలో స్నేహితుడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన పై శుక్రవారం విచారణ జరిపామని, మా ప్రాథమిక విచారణలో కల్తీ కల్లు, మద్యం సేవించడం వలన మరణాలు జరగలేదని తేలిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ అంజన్‌రావు తెలిపారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సింహుల పేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన విజయ్ గత నెల పదవ తేదీన పుట్టినరోజు జరుపుకున్నాడని, ఈ వేడుకల్లో 15 మంది స్నేహితులు పాల్గొన్నారనిని, వీరంతా తమ బంధువుల చెట్లకు వచ్చిన కల్లును తాగారని, అట్టికల్లు కల్తీది కాదని స్పష్టం చేశారు. ఈ 15 మందిలో ముగ్గురు యువకులు మాత్రమే అస్వస్థతకు గురైరని వీరిలో శ్రవణ్ ఈ నెల 3న నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని, అలాగే మరో స్నేహితుడు షేక్ రహీం పాషా (28) జాండీస్ అయి గత నెల 27న ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడని పూర్తిగా నయం కాకపోవడంతో ఈ నెల 2న నిమ్స్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడని ఈనెల 3న రాత్రి పదిన్నర గంటలకు చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో మృతి చెందాడని, మరో స్నేహితుడు ఉపేంద్ర చారి చికిత్స పొందుతున్నారని ఆయన వివరించారు. గ్రామంలో, మండలంలో కల్లు దుకాణాలను పోలీసులతో కలిసి పరిశీలించామని, కల్లు శాంపిల్స్ తీశామని, ల్యాబ్ కు పంపిస్తామని తెలిపారు. కల్తీ కళ్ళు తాగి మృతి చెందారని వచ్చిన వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టంకు పంపించారని, పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తర్వాత మరిన్ని విషయాలు, వాస్తవాలు, మృతికి గల కారణాలు తెలుస్తాయని ఆయన అన్నారు. ఈ మీడియా సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు, ఏఈ ఎస్ఆర్ ప్రవీణ్, ఎస్సై తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డెర సంఘం మండల అధ్యక్షులుగా సూర సందీప్ నియామకం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన సూర సందీప్‌ను వడ్డెర సంఘం మండల అధ్యక్షునిగా నియామకం చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిలమల్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘంలో ఎవరికైనా ఏ ఆపద వచ్చినా స్పందిస్తూ ఆ సంఘం అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నందుకు చురుకైన వ్యక్తిగా ఉన్నందుకు అతని గుర్తించి ఆ సంఘంలో అతనికి ఈ పదవిని కట్టబెట్టినట్టు తెలిపారు నూతనంగా నియామకమైన సందీప్ మాట్లాడుతూ మండలంలోని వడ్డెరల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డిల సహకారంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పేద కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని దేశాయిపేట ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబానికి శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం, బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన ఇంతేజర్ గంజ్ సీఐ శివకుమార్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు బాధితుల సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళుతూ పరిష్కరించడంతో పాటు వారికి సాయం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాకూబ్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలెపాక మధు మహిళ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పోలేపాక రాణి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సౌరం అభిలాష్ ప్రతినిధులు కొగిల సుధాకర్, మేకల కమలాకర్, సౌరం చిన్నయ్య, శోభ, పద్మ కవిత పాల్గొన్నారు.



ఉద్యోగం రాలేదని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన చీర రంజిత్ ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం అమీనాబాద్ గ్రామానికి చెందిన చీర కళావతి మల్లేశం దంపతులకు కూతురు, కొడుకు ఉన్నారు. కూతురు కు వివాహం కాగా కొడుకు రంజిత్ (25) బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశాడు, ఈ నేపథ్యంలో వివిధ పోటీ పరీక్షలు రాసిన రంజిత్ జాబు రాకపోవడంతో మనస్థాపానికి గురైనట్లు తెలిపారు. కాగా ఇటీవల పోటీ పరీక్షలకు సంబంధించి విడుదలైన ఫలితాలలో కొద్ది మార్కులు తక్కువ రావడంతో మరింత కంగుబాటుకు గురైనట్లు తెలిపారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలో తన మిత్రుడి సోదరి వివాహానికి హాజరయ్యాడు, స్థానిక లాడ్జిలో తన మిత్రులతో కలిసి బస చేశాడు ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చక పోతున్నానని ఆవేదన చెందినట్లు రంజిత్ లెటర్ రాసి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.

సమయపాలన మార్పును పునఃరుద్ధరించాలి

నవతెలంగాణ-రాయపర్తి



సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చేపట్టిన సమయపాల మార్పులు పునఃరుద్ధరించి పాత పద్ధతినే చేపట్టాలని శుక్రవారం మండల కేంద్రం శివారులోని సాంఘిక సంక్షేమ గురు కుల పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉదయం 9గంటలకు పాఠశాల తరగతులు ప్రారంభం అయ్యేవని ప్రస్తుతం మార్పు చేసి 8గంటలకు కుదించడం జరిగిందన్నారు. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఉన్నతాధికారులు గమనించి సమయపాలనను గతంలోగానే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవి ప్రసాద్, సునీలా ప్రభ, శోభ, అనిత, వాణి, స్రవంతి, శ్రీదేవి, మమత, పవిత్ర, అఖిల, జ్యోతి, రేణుక, మాలతి, రాజ్యలక్ష్మి, నాజియా, దీపిక, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు అమ్ముకునే వెసులుబాటు కల్పించాలి

- వరంగల్ ఎంఈఓకు వడుప్సా ప్రతినిధుల వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

జీవో నెంబర్ 91 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు అమ్ముకునే వెసులుబాటు కల్పించాలని వడుప్సా (ట్రస్మా) ప్రతినిధులు శుక్రవారం వరంగల్ మండల విద్యాశాఖ అధికారి విజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈసందర్భంగా వడుప్సా ప్రతినిధులు మాట్లాడుతూ జీవో నెంబర్ 91ప్రకారం హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలలో పాఠ్యపుస్తకాలు అమ్ముకునేందుకు అనుమతి ఉందన్నారు. తాము ఎలాంటి లాభాపేక్ష లేకుండా చట్ట ప్రకారమే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తుంటే విద్యార్థి సంఘాలు ఎందుకు అడ్డుకుంటున్నాయో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని ఎంఈఓకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వడుప్స (ట్రస్మా) వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్ల నాగార్జున రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్ వరంగల్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం కనకయ్య, కార్యదర్శి జన్ను విలియన్స్, కోశాధికారి బలవారి సుధీర్‌కుమార్, ప్రతినిధులు విద్యాసాగర్ అశోక్, ఖలీద్, శశిధర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు మురళి, రాజేందర్ పాల్గొన్నారు.



పాఠశాలల్లో వనమహోత్సవం నిర్వహించాలి

వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి

నవతెలంగాణ-రాయపర్తి



పాఠశాలల్లో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి వన మహోత్సవం కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తూరు పాఠశాలలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు. తదుపరి పాఠశాల పరిసరాలను, చెట్లను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులకు సూచనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తే విద్యార్థులకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. మొక్కలే మానవ మొనగాడకు జీవనాధారం అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి హరిత తెలంగాణకు సహకరించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల రంగయ్య, కాంప్లెక్స్ సీఆర్పి శీనపల్లి రాజు, గ్రామస్తులు కందికట్ల విజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాటు సారాయి ముడి సరుకులు విక్రయిస్తే కఠిన చర్యలు : ఎక్సైజ్ సీఐ

నవతెలంగాణ-పర్వతగిరి

నాటు సారాయి, గుడుంబా సరుకులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప హెచ్చరించారు. మండలంలోని ఒక కిరాణ షాపులో బెల్లం, చక్కర, ఈస్ పౌడర్ తదితర ముడి సరుకులను రహస్యంగా అమ్ముతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 180 కిలోల బెల్లం, 250కిలోల చక్కర, 4కిలోల ఈస్ట్ పౌడర్ ను స్వాధీనం చేసుకుని షాపు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై లు సరిత, గంగాధర్ సిబ్బంది శ్రీధర్, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌లో వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పలు అభివద్ధి పనుల కల్పన కోసం శుక్రవారం పర్వతగిరి ప్రిన్సిపల్ మరియు పేరెంట్స్ కమిటీ సభ్యులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ను హనుమకొండ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ప్రిన్సిపాల్ సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో పేరెంట్స్ కమిటీ సభ్యులు, సింగారపు గోపాల్, వేల్పుల కుమారస్వామి, ఆరూరి అశోక్, ముజ్జిగ అనిల్ రావు, తనుగుల శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల మంజుల మాట్లాడుతూ తమ పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న అశోక్ బాబు, వాణి, శ్రీలత లు విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివద్ధికి ఎంతో కషి చేశారని కొనియాడారు. అనంతరం హెచ్ఎం మంజుల సిబ్బంది విద్యార్థులు పూర్వ విద్యార్థులు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి మాజీ చైర్మన్ కొంగర సుదర్శన్, ఉపాధ్యాయులు యశోద, వేణుగోపాల్, సత్యనారాయణ శ్రీలత, నారాయణ మూర్తి పాల్గొన్నారు.

నేటి నుంచి టీజీ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్

ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం కౌన్సిలింగ్ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ప్రారంభమవుతున్నదని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బైరి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ సత్య శారదాదేవి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ వ్యక్తిగతంగా మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి అన్నారు. మండల కేంద్రంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో 75వ వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ కషి చేయాలని, రానున్న భావితరాలకు బంగారు బాట వేయాలని చెప్పారు. ఈ వనమహోత్సవ కార్యక్రమంలో పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు, పురపాలక సంఘం కమిషనర్ జోనా, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆర్పీలు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కొత్తపల్లి ఆకేరువాగు సమీపంలో నిర్వహించిన వన మహోత్సవంలోకలెక్టర్, ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రత, పరిరక్షణ కోసం కషి చేయాలి



పచ్చదనం, పరిశుభ్రత పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ కషి చేయాలని ఎంపీడీఓ శంకర్ తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో, గ్రామంలో, మండలంలోని మంగ్యా తండాలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో మెగా ప్లాంటేషన్ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఆర్టీసి డీఎం పద్మావతి, ఏపీఓ సుశీల్ కుమార్, ఈసి రాజు, టెక్నికల్ అసిస్టెంట్ గణేష్, పంచాయతీ కార్యదర్శులు రఘు, రంజిత్, ఐకేపీసీసీలు లు రమాదేవి, కాంతయ్యఫీల్డ్ అసిస్టెంట్‌లు లింగమూర్తి, యుగంధర్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరద నీటిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

నవతెలంగాణ-మంగపేట

మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. శుక్రవారం ఉదయం మండలానికి వచ్చిన ఆయన మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం పక్కన నూతన బస్టాండ్ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ముళ్ల పొదలతో ఉన్న స్థలాన్ని శుభ్రపరచి బౌండరీలు ఏర్పాటు చేయాలని రెవెన్యూ, స్థానిక పంచాయతీ అధికారులకు సూచించారు. బస్టాండ్‌కు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి అవసరమయ్యే విద్యుత్ స్తంబాల అవసరాన్ని సబ్‌స్టేషన్ ఏఈని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులను కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. మండలంలోని పలు ప్రధాన సమస్యలను తహశీల్దార్ వీరస్వామినీ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సీజన్ లో గ్రామాలలో ఏ ఒక్కరు వ్యాధుల బారిన పడకుండా చూడాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలినట్లయితే తక్షణమే ఆయా గ్రామాలకు వెళ్లి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్స అందించాలని అన్నారు. ప్రజల నుండి వచ్చిన ఆఫ్ లైన్, ఆన్లైన్, వాట్సప్ ప్రతి దరఖాస్తులను ఇన్వార్డ్ చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన ప్రతి దరఖాస్తును స్వీకరించి స్వీకరించిన తేదీ, పరిష్కారమైన తేదీలు నమోదు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించడం కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు సిద్ధం చేయాలన్నారు. ఎలాంటి ప్రాణా హాని లేకుండా అధికారులు సమయ సందర్భాన్ని బట్టి సమయస్ఫూర్తి ప్రదర్శించాలన్నారు. పారిశుధ్యం



విషయంలో గ్రామమంతా తిరగాలని, ఎక్కడైనా రోడ్ల పై నీరు నిలువ ఉండడం, డ్రైనేజీ మూసుకుపోవడం, పిచ్చి మొక్కలు పెరగడం వంటివి జరిగినట్లయితే వాటిని తొలగించాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన భవనాలు వినియోగంలో లేకుంటే, ప్రభుత్వం భూములలో నిర్మాణ పనులు చేపట్టకపోతే అట్టి ప్రభుత్వ భూములను, భవనాలను గుర్తించి తన దష్టికి తీసుకురావాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వెంటనే తన దష్టికి తీసుకురావాలని కలెక్టర్ దివాకర తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తుల రవి, టిజిఆర్‌టిసి ఈఈ భాస్కర్, డీఎం సురేష్, తహసిల్దార్ వీరాస్వామి, ఎంపీడీఓ కష్ణప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు, ఎంహెచ్ఓ, ఎంపీఓ, ఎంఈఓ, ఏఓ, సుపర్వైజర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హేమాచలంలో పూజలు

తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం కలెక్టర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వెళ్లిన కలెక్టర్ దివాకర కు అక్కడ ఆలయ పూజారులు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ విశిష్టతను, స్థల పురాణాన్ని వివరించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రాలను, ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు.

అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్ఓ కె వెంకటరమణ

నవతెలంగాణ-పర్వతగిరి

అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె .వెంకటరమణ సూచించారు. వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు అందించాల్సిన సేవల గురించి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో సాధారణంగా అంటువ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ చికెన్ గునియా, రక్త విరోచనాలు, నీళ్ల విరోచనాలు, హెపటైటిస్ బి మొదలగు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తద్వారా సిబ్బంది ఇంటింటి సర్వే చేసి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి వ్యాధులు నిర్ధారించి తగిన చికిత్సలు అందించాలన్నారు. గర్భిణులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. 30ఏండ్లు పైబడిన వారందరికీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలని, ఎలాంటి వ్యాధులున్నా పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలన్నారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని, ఆశా కార్యకర్త నుంచి వైద్యాధికారి వరకు విధుల్లో సమయపాలన పాటించకుంటే వారి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ ఐశ్వర్య డాక్టర్



నేహా, ఫాతిమా, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ అనిత, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సూపర్వైజర్లు మాధవి, కిర్య, మేరీ, వసంత, సిబ్బంది పాల్గొన్నారు.

రాయపర్తి : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ డాక్టర్లకు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండలంలో ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మైలారం, మోరిపిరాల సబ్‌సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ నేహా ఫాతిమా, డాక్టర్ జ్యోస్నా, డాక్టర్ అనిత, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సూపర్వైజర్ మాధవి, కిర్య, మేరీ, వసంత సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే, ఎంపీకి వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని మణికంఠ కాలనీలో నెలకొన్న సమస్యలు తీర్చాలని శుక్రవారం మణికంఠ కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్యలను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు పోతు చంద్రశేఖర్ మాట్లాడుతూ మణికంఠ కాలనీలో రోడ్లు డ్రైనేజీ, లైటింగ్స్, తదితర సమస్యలను తీర్చాలని ఎమ్మెల్యే నాగరాజు ఎంపీ కావ్యలను కోరడంతో వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మణికంఠ కాలనీ అధ్యక్షుడు పోతు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు హనుమండ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఓడెల తిరుపతి, కోశాధికారి కంచ మహేందర్, ప్రతినిధులు వెలిశాల రమేష్‌బాబు, సూరినేని దేవేందర్‌రావు, నల్ల వెంకటేశ్వర్లు,



ఆకుతోట రమేష్, కంచ రవి, భరత్, మాధవరావు, కాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు కంచ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు, సన్మానం

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఎండీ జాఫర్‌అలీ హెచ్ఎం, వి శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, కే పద్మజ స్కూల్ అసిస్టెంట్ తెలుగు, కే మదన్మోహన్ ఫిజికల్ డైరెక్టర్, బి సంధ్యారాణి స్కూల్ అసిస్టెంట్ తెలుగు, జి నరసింహులు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, చంద్రమౌళి అనే ఉపాధ్యాయులకు శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోరంట్ల రాజేష్ అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సమావేశానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పాలకుర్తి రోజారాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీ సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని సేవలు చేశారని, మంచి ఫలితాలు



తీసుకొచ్చారని వారి సేవలను కొనియాడారు. పాఠశాలకు వచ్చిన నూతన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలనిపించి శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవన్ లాల్, అక్బర్, పాపారావు, జైపాల్, భూక్య సక్రు, కోడూరి సమ్మయ్య, బానాల సుధాకర్, పిడి విజయ, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే రిజర్వేషన్లకు రక్షణ

యువజన కాంగ్రెస్

రాష్ట్ర అధికార ప్రతినిధి వినోద్ లోక్‌నాయక్

నవతెలంగాణ-ములుగు

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి అధికారంలో వస్తేనే రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు రక్షణ ఉంటుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా రామచంద్రపురం గ్రామంలో కేయు జేఏసీ నాయకులు భూక్యా రమేష్ నాయక్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో వినోద్ లోక్ నాయక్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం నియంతత్వ పాలనతో మతతత్వ గొడవలను ప్రోత్సహించి మనుషుల మధ్య కులం, మతం అనే విభేదాలను తీసుకొచ్చి విభజించి పాలించేలా రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు ఎత్తివేసేలా, రాజ్యాంగాన్ని మార్చేలా ప్రయత్నిస్తున్నని వినోద్ లోక్‌నాయక్ ఆరోపించారు. సమ్మక్క సారక్కకు జాతీయ హోదా ఇవ్వడంలో, బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడంలో, ములుగు ప్రాంతంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివద్ధి పరచడంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని పేర్కొన్నారు. అనంతరం గ్రామ పార్టీ అధ్వర్యంలో వినోద్ లోక్ నాయక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు భూక్య తిరుపతి నాయక్, బానోత్ సునీల్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముల రవీందర్‌రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి సాదం సాంబయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రంజిత్, మాజీ సర్పంచులు దొంతి ప్రతాప్‌రెడ్డి, భూక్యా రాజు నాయక్, జిల్లా కిసాన్ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమాన హక్కులు కల్పించాలి

జాడి సాంబశివరావు

నవతెలంగాణ-మంగపేట

గిరిజనులతో మమేకమై ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న నేతకానీలకు గిరిజనులతో పాటు సమానమైన హక్కులు కల్పించాలని ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు జాడి సాంబశివరావు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ బైరి వీరస్వామికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో మమేకమై జీవిస్తున్న నేతకానిలకు వారితో పాటు సమాన హక్కులు కల్పించాలని కోరారు. నేతకాని కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని హైదరాబాద్ వేదికగా ప్రత్యేక భవన్ నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్య ఉద్యోగాలలో నేతకానిలకు తగిన ప్రాధాన్యత కల్పించి వారి అభివద్ధికి బాటలు వేయాలన్నారు. తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి త్వరిత గతిన పరిష్కారం చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని హక్కుల సంఘం మండల శాక ఉపాధ్యక్షుడు కొండగొర్ల రాంబాబు, భీమ్ సైనిక్ దళ్ అధ్యక్షులు జిమ్మిడే నాగేష్, కోశాధికారి దిగొండ శ్రీను, సంయుక్త కార్యదర్శి కావేరి నారాయణ, మండల నాయకులు దిగొండ బాబు, దుర్గం శ్రీను, గోమాస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-వాజేడు

వర్షాకాల సీజన్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి చుట్టు ప్రక్కల పరిసరాల పరిశుభ్రత పాటించాలని వాజేడు వైద్యాధికారి మధుకర్ సూచించారు. శుక్రవారం కొంగాల, ప్రగళ్లపల్లి, వాజేడు నాగారం గ్రామాల్లో ఫ్రైడే డ్రై డే నిర్వహించారు. దోమలు కుట్టకుండా దోమతేరలు వాడాలని మీ ఆరోగ్యం మీ చేతుల్లో వుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ గ్యానస, హెల్త్ సూపర్ వైజర్ కోటి రెడ్డి, వెంకటేశ్వర్లు, శేఖర్, చాయదేవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు

నవతెలంగాణ-గోవిందరావుపేట

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పసర సీఐ రవీందర్, ఎస్ఐ కమలాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు వాహనాలకు రేడియం స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సైలు మాట్లాడుతూ రోడ్డు మీద ట్రాక్టర్లు ఇతర వాహనాలు ఆగి ఉన్నపుడు అవి కనిపించక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం సంభవిస్తుండటంతో వాటిని నివారించేందుకు స్టిక్కర్లను అట్టించినట్టు తెలిపారు.

ఏఎంసీ మాజీ మార్కెట్ చైర్మన్‌ను కలిసిన ఏనుగల్ వాసులు

నవతెలంగాణ-పర్వతగిరి



ఎనుమాముల మార్కెట్ మాజీ ఛైర్మన్ తక్కలపెల్లి నారాయణరావు మోకాలి శస్త్ర చికిత్స జరిగి హైద్రాబాద్‌లో విశ్రాంతి తీసు కుంటున్న సందర్భంగా మండలంలోని ఏనుగల్ వాసులు మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించారు. అనంతరం వారు ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏనుగల్ గ్రామంలో జరిగే సోషల్ వెల్ఫేర్ హాస్టల్, ప్రభుత్వ హాస్పిటల్, వేంకటేశ్వరస్వామీ దేవాలయం నిర్మాణం గురించి వివరించినట్టు తెలిపారు. కార్యక్రమంలో గూడ నరేందర్‌వర్మ, గడ్డం లింగమూర్తి, శీలం నాగరాజు, కానుగంటి పూర్ణచందర్, కీసర రవి తదితరులు పాల్గొన్నారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

శనివారం | జులై 06, 2024 | www.navatelangana.com

నూర్జహాన్ పల్లెలో ఉచిత పశువైద్య శిబిరం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నూర్జహాన్ పల్లె గ్రామంలో శుక్రవారం ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు, లోపియా వ్యాధి నివారణ కోసం ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ 130 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్, ఇండియా అసోసియేట్ డైరెక్టర్ పుల్లూరు వంశీకృష్ణ ప్రాజెక్టు మేనేజర్ వై. చిన్నారెడ్డి, ప్రజ్వల్ సీఈవో పెద్దపల్లి రామ్మూర్తి, ప్రాజెక్టు మేనేజర్ అక్కల రమేష్, పి యు మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి, వైద్య సిబ్బంది రమేష్, సారంగం, తరాల తిరుపతి, దొడ్డిపాక రవిచందర్, పోతు సునీల్, ఎస్కే గౌస్, నవయుగ పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థి నేతల అక్రమ అరెస్టులు సరికాదు



నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం విద్యార్థి సంఘాల నాయకుల పై పోలీసులతో అక్రమ కేసులు బనాయిస్తూ అక్రమ అరెస్టులు చేయడం సరికాదని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ ప్రభుత్వాన్ని విమర్శించారు. నీట్, యుజిసి నెట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్టు చేయకుండా కేంద్ర ప్రభుత్వం విద్యార్థి సంఘాల నాయకులను శుక్రవారం అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నీట్, యుజిసి నెట్ పేపర్ లీకులకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని సురేష్ డిమాండ్ చేశారు.

లార్డ్ ఆశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-సుబేదారి

లార్డ్ ఆశ్రమంలోని వద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ అధ్యక్షులు శారు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రొటేరియన్ కలువల సురేందర్ రెడ్డి కుమారుడు నిచికెథన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కాకులమారి ప్రవీణ్ కుమార్, కోశాధికారి అంచురి విజయ్ కుమార్, సర్వీస్ ప్రాజెక్ట్ చైర్మన్ గంగోజుల నరేష్, ఉపాధ్యక్షులు వంగ రాజిరెడ్డి, సభ్యులు బెలిదే లక్ష్మణ్, శ్రీనివాస్, బేతి రవీందర్ రెడ్డి, భూపతి రవీందర్, లార్డ్ ఆశ్రమ నిర్వాహకులు మారగాని నరేష్ అనురాగ్ హెల్పింగ్ అండ్ సొసైటీ బాధ్యులు అనిత రెడ్డి పాల్గొన్నారు.

చిన్నకిష్టాపురంలో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-గార్ల

మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామంలో విషజ్వరాల బారినపడి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు కోరారు. చిన్న కిష్టాపురం గ్రామంలో విషజ్వరాల బారినపడిన పలువురిని శుక్రవారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగలి తండాలో, ఎస్టీ కాలనీలో ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ముల్కనూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలను జ్వరాల బారి నుండి కాపాడాలని, గ్రామంలో తక్షణమే శానిటేషన్ చేపట్టాలని కోరారు. లేనిఎడల ప్రజలను సమీకరించి అందోళనలు చేపడతామని హెచ్చరించారు.



దర్గా కాజీపేట్ ఉన్నత పాఠశాలలో టీ షర్ట్‌ల పంపిణీ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట (జాగీర్), దర్గా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు టీ షర్ట్ ల పంపిణీ కార్యక్రమం జరిగినది. దర్గా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బి.సతీష్ పాల్ సతీమణి బొల్లిపొ జ్యోతికళ వర్ధంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్‌ఎంఎం స్వామి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా హనుమకొండ డిఈఓ చలపతిరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 6,7,8 తరగతుల లో చదువుతున్న 120 మంది విద్యార్థులకి రూ.30వేల విలువైన టీషర్ట్‌ని శుక్రవారం డీఈవో హనుమకొండ డి.చలపతి రావు చేతుల మీదుగా బి సతీష్ పాల్ అందించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి డిఇఒ హనుమకొండ చలపతిరావు మాట్లాడుతూ దాతత్వ భావంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు బి.సతీష్ పాల్ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు టీ షర్ట్ విరాళంగా ఇవ్వడం అభినందనీయ మని, విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం, దాతలు సమకూర్చే సౌకర్యాలను ఉపయోగించుకొని క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు. సెక్టోరియల్ ఆఫీసర్ రాధ మాట్లాడుతూ దాతను అభినందిస్తూ సమాజంలో తమకు ఉన్నదాంట్లోనే ఇతరులకు సహాయం చేయాలనే గుణం కలిగినవారే నిజమైన ధనవంతులని, కాబట్టి చిన్నతనం నుండే విద్యార్థులు దానగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి కవి,రచయిత శనిగరపు రాజ్ మోహన్ మాట్లాడుతూ హెచ్‌ఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కలసి పనిచేసి విద్యార్థులలో మంచి ఫలితాలు రాబడుతూనే,దాతల సహకారంతో అనేక కార్యక్రమాలు చేస్తూ పాఠశాలాభివద్ధికి కషి చేస్తున్నారన్నారు. ప్రధానోపాధ్యాయులు స్వామి మాట్లాడుతూ వత్తిలో భాగంగా పాఠశాల అభివద్ధికి తాను శాయాశక్తులా కషి చేస్తున్నానని అన్నారు పాఠశాలకు అటెండర్, జూనియర్ అసిస్టెంట్ల ను సమకూర్చాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను కోరారు.

దాత బి.సతీష్ పాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులతో పోటీ పడాలని,దేనిలోనూ తక్కువ కాకూడదనే ఉద్దేశంతో ఈ చిన్న (టీషర్ట్)సహకారాన్ని అందించానన్నారు.ఈ కార్యక్రమంలో సతీష్ పాల్ బంధువులు షోబాబు, శిల్ప,సువర్ణరుత్ ,రేషల్ రుత్, స్టాఫ్ సెక్రటరి కటుకూరి శ్రీనివాస్,ఉపాధ్యాయులు యం.సుమలత, బి.సునీత, ఎన్.రాజు, బి.సరోజ, వేణుగోపాల్ రెడ్డి, టి.రాంగోపాల్, యండి. శంషుద్దీన్,వరలక్ష్మి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు పంపిణీ



నవతెలంగాణ- కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని తాళ్ల పూసలపల్లి గ్రామంలో రావుల రవి చందర్ రెడ్డి 61వ పుట్టినరోజు సందర్భంగా తాళ్లపూపల్లి గ్రామ ప్రైమరీ స్కూల్‌లో లయన్స్ క్లబ్ మహబూబాబాద్ శాఖ రెడ్ క్రాస్ సోసైటీ మహబూబాబాద్ శాఖ, గ్రామ పెద్దల సమక్షంలో కేక్‌కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రైమరి స్కూల్ పిల్లలుకు బ్యాగులు, పలకలు, జావా తాగటానికి గ్లాసులు, బలుపాలు, అంగన్ వాడి స్కూల్‌కు మోడరన్ బెంచీలు, పలుకలు, బలుపాలు అందజేస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు యార్ల మురళీదర్ రెడ్డి, కార్యదర్శి చాడ అశోక్ రెడ్డి, రీజన్ చైర్మన్ రామసహాయం వెంకట్‌రెడ్డి, డాక్టర్ జగన్ మోహన్‌రావు, డాక్టర్ రంజిత్ రెడ్డి, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్‌నెహ్రూ, గొర్రె వెంకన్న, ఆకుల సోమయ్య గ్రామ స్పెషల్ ఆఫీసర్ కనకయ్య, హెచ్‌ఎం ప్రమీల, ఉపాధ్యాయలు, పంచాయతీ కార్యదర్శి కోల దర్గయ్య, జీపీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

జూనోసిస్ డే సందర్భంగా ఉచిత రాబిస్ టీకాలు

నవతెలంగాణ-నయీంనగర్

ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా ఉచిత రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వబడునని పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ శనివారం జూలై 6 వ తేదీ ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా వడ్డేపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో , వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ వరంగల్ లో పెంపుడు జంతువులకు ఉచిత రాబిస్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు.

కుక్కలకు ఉచిత రేబిష్ టీకా పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో, ప్రపంచం జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 6న ఉదయం 9 గంటల నుండి ఒంటి గంట వరకు పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ టీకాలను వేయడం జరుగుతుం దని మండలం పశు వైద్యాధికారి డాక్టర్ ధర్మా నాయక్ తెలిపారు. శుక్రవారం ఆ యన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా పెంపుడు జంతువుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం జంతువుల నుండి మానవులకు సంక్రమించే ప్రాణాంతక జూనోటిక్ వ్యాధి అయిన రేబిస్ వ్యాప్తిని నిరోధించడం లక్ష్యంగా టీకాలను అంద జేయడం జరుగుతుందన్నారు. టీకాలను ఆత్మకూరు, పెంచికలపేట పెద్దాపూర్ ఉప కేంద్రాల పరిధిలో వేయడం జరుగుతుందని కుక్కల యజమానులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ నరేందర్ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కేంద్రం సభ్యులు మాటలాడుతూ ఆడ పిల్లలకు సమాజంలో రక్షణ కోసం నూతనంగా వచ్చిన చట్టాలపై అవగాహన, పోక్సో చట్టం గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , బాల్య వివాహేల చట్టాలపై అవగాహన, హెల్ప్ లైన్ నంబర్స్ 100, 181, 1098, వీటి గురించి అవగాహన కల్పించారు.

ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ నరేందర్ తాత్కాలిక ప్రిన్సిపల్ ఏకాంబరం, ఇతర ఉపాధ్యాయినులు, బరోసా అంగన్వాడీ టీచర్స్ రజిత, సరోజినీ, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ మహేశ్వరి, అరుణ, సౌజన్య, సంధ్యారాణి, రాకేష్, విధ్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం | జులై 06, 2024 | www.navatelangana.com

ఆసుపత్రులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి: డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-మహబూబాబాద్



ఆసుపత్రులలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డాక్టర్.బి.కళావతిబాయి అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయి మహబూబాబాద్ పట్టణంలోని అమ్మ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ధరల పట్టిక, అర్హత లేని సిబ్బందితో హాస్పిటల్ నడుపుచున్నందుకు, పరిశుభ్రతగా లేకుండా నడుపుతున్నందుకు గాను నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు కూడా ధరల పట్టికను, డాక్టర్ల వివరాలను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెజర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాణాలను పాటించాలని, ప్రతి హాస్పిటల్ కు వాహనాలు నిలుపుట కొరకు పార్కింగ్ స్థలం తప్పకుండా ఉండవలెనని, లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలో హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి, మంగమ్మ, ఇంచార్జి డిపి హెచ్ఎన్ఓ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ ప్రకారం తల నీలాలు సమర్పించిన బాబురావు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మహబూబాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గా నియమించిన పోరిక బలరాంనాయక్‌ను ఎన్నికలలో గెలుపొందితే తన తల నీలాలు ఇస్తానని మొక్కుకున్న ఓఅభిమాని శుక్రవారం అంబేద్కర్ వద్ద మొక్కును చెల్లించుకున్నాడు. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన గుజ్జనూరి బాబురావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ అత్యధిక మెజార్టీతో గెలుపొందితే అంబేద్కర్‌కు తల నీలాలు సమర్పిస్తానని ప్రతిజ్ఞ చేశాడు. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తలనీలాలు సమర్పించుకున్నాడు. ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ నియోజకవర్గంలో బలరాం నాయక్ 3లక్షల పై చిలుకు మెజార్టీతో గెలుపొందడం చాలా సంతోషంగా ఉందని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం, దళిత బిడ్డగా పుట్టడం గొప్ప వరమన్నారు. మండల కేంద్రంలో మిగిలిన ప్రభుత్వ కార్యాలయాలను ఎంపీ బలరాం నాయక్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో కార్యాలయాలను ఏర్పాటు చేపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్, గ్రామ అధ్యక్షుడు గంజి రాజేందర్‌రెడ్డి, భైరు అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, చిన్నాల కట్టయ్య, తమ్మడపల్లి కుమార్, దేవులపల్లి వెంకన్న, ఒర్రె కవిత, మహంకాళి రామ్, ఖాన్, రామన్నరెడ్డి, యాకయ్య, వెంకన్న నాయక్, కొమురయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో.. వైద్య శిబిరం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని మట్టెవాడ గ్రామంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమునా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ వర్షాకాలంలో దోమలద్వారా వచ్చే మలేరియా, డెంగీ వంటి జ్వరాలు రాకుండా ఉండడానికి దోమల మందు పిచికారీ చేయించారు వైద్య శిబిరం నిర్వహించి 168 విద్యార్థులకు గాను 67 విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. వైద్య సిబ్బందితో కలిసి ఆశ్రమ పాఠశాల లోని పరిసరాలను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ వర్షాకాలంలో పిల్లలు తమ వ్యక్తిగత పరిశుభ్రతలు పాటించాలనిన్నారు. ఈవైద్య శిబిరంలో మట్టేవాడ పల్లె దావాఖాన డాక్టర్ నరేష్, ఆశ్రమ పాఠశాల హార్డెన్ సురేందర్ వైద్య సిబ్బంది పిహెచ్ఎన్ కోమల,హెచ్ఈఓ లోక్య నాయక్ నాయక్, సూపర్వైజర్లు గణేష్, అరుణమ్మ ,హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, ఏఎన్ఎం కవిత, పుష్పలత ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు పెంచే విధంగా విద్యా బోధన చేయాలి: డీఈవో

నవతెలంగాణ-గూడూరు



విద్యార్థుల సామర్థ్యాలు పెంచే విధంగా విద్య బోధన అందించాలని మహబూబాబాద్ డిఇఓ రామారావు అన్నారు శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని జెడ్పీపీఎస్ బాలికల పాఠశాలను సందర్శించారు ఉదయం విద్యార్థులతో ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు. తదుపరి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని, పదవ తరగతి విద్యార్థులు 10 / 10 గ్రేట్ సాధించి మంచి ఉత్తమ ఫలితాలు అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆదేశించారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎప్పటికప్పుడు స్లిప్స్ టెస్టులు ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు ఇతర పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పోటీపడి చదవాలని సూచించారు ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

విద్య వైద్యం వ్యవసాయంపై అధికారులు కృషి చేయాలి: అదనపు కలెక్టర్



నవతెలంగాణ-గంగారం

మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రం రైతు వేదికలో సంపూర్ణత అభియాన్ పథకం (నీతి అయోగ్) ద్వారా నిర్వహించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ లేనిన్ వత్సాల్ టోప్పో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పథకంలో భాగంగా ఎంపికైనందున జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు నెలల వ్యవధిలో క్షేత్రస్థాయిలో (5) థీమ్స్ హెల్త్ అండ్ న్యూట్రిషన్, విద్య, వ్యవసాయం, అంతర్గత అభివృద్ధి, తదితర అంశాలపై (40) ఇండికేటర్స్‌లలో సంబంధిత శాఖలు సమన్వయంతో అన్ని ప్యారామీటర్స్ లలో లక్ష్యాల సాధనకు పనిచేయాలని తెలిపారు, అంతక ముందు కస్తూరిబా, ట్రైబల్ వెల్ఫేర్, హాస్టల్‌ను తనిఖీ చేసి పిల్లలతో మాట్లాడారు. త్రాగు నీరు, మరుగు దొడ్లు, కరెంట్, ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలన్నారు, గంగారం రైతు వేదిక ఆవరణంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్క నాటారు, రైతు వేదిక ఆవరణంలో వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ, ఐకెపి, శాఖ, తదితర శాఖలు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలు, పిల్లలు, పోషక ఆహారాలపై వివిధ స్కిట్ రూపకాల ద్వారా ప్రదర్శనలు ఇచ్చారు, విద్య, వైద్యం, అంగన్‌వాడీ సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను, పిల్లలను సన్మానించారు, ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నర్మదా, వ్యవసాయ శాఖ ఏడి అభిమన్యుడు, హార్టికల్చర్ ఏడి మరియాన్న, డిపిఓ హరిప్రసాద్, ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి, ఉపవైద్యాధికారి డాక్టర్ అంబరీష్, ఎంపీడీవో అప్పారావు, ఏబిఎఫ్ శ్రీనాథ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రామన్నగూడెంలో కల్తీ కల్లుపై విచారణ..

నవతెలంగాణ-దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం రామన్నగూడెంలో కల్తీ కల్లు త్రాగి ఇద్దరు మృతిచెందిన సంఘటనపై వరంగల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు విచారణ చేపట్టారు. గత నెల 10న ఫ్రెండ్ బర్త్ డే వేడుకల్లో శ్రవణ్, రహీంపాషా, ఉపేంద్రచారితో పాటు కొంత మంది ఫ్రెండ్స్ తో కలసి కల్లు తాగారు..వారం రోజుల తరువాత అస్వస్థతకు గురై జ్వరం రాగా మహబూబాబాద్ హాస్పటల్ కు వెళ్లగా డాక్టర్లు పరీక్షించి కామెర్లు అయినట్లు నిర్ధారించారు. కామెర్లు తక్కువ కాకాపోవడం ఎఫెక్టు కిడ్నీ పాడైందని డాక్టర్లు చెప్పడంతో వారి సూచన మేరకు ఖమ్మం, హైదరాబాద్ లోని వేర్వేరు ఆస్పత్రుల్లో అడ్మిట్ అయ్యారు. పరిస్థితి విషమించి శ్రవణ్, రహీంపాషాలు మృతి చెందారు. ఉపేంద్రచారికి కూడా తీవ్ర అస్వస్థతకు గురికాగా పరీక్షలు చేసిన డాక్టర్లు కామెర్లు అయ్యాయని తీవ్రత ఎక్కువ ఉందని చెప్పడంతో హైదరాబాద్ అపోలో అడ్మిట్ అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కల్లు త్రాగి అస్వస్థతకు గురికావడంతో కల్లులో ఏమైనా కలిపారా, కల్తీ కల్లు త్రాగడం వల్ల చనిపోయారా అనే కోణంలో ఆఫీసర్లు విచారణ చేపట్టారు. మృతి చెందిన ఇరు కుటుంబ సభ్యులు, ఆరోజు వేడుకల్లో పాల్గొన్న మిగితా ఫ్రెండ్స్‌తో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం కల్లు త్రాగిన ప్రదేశాన్ని పరిశీలించి గీత కార్మికులను ఎంక్వయిరీ చేశారు.అలాగే గ్రామంలో ఉన్న గీతకార్మికుల వద్ద కల్లు శాంపిల్స్ సేకరించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిడెంట్ ప్రవీణ్, తొర్రూర్ సీఐ సంజీవ,ఎన్ఫోర్స్ మెంట్ సీఐ నాగయ్య, ఎస్సై రజిత, ఎక్స్చేంజ్ ఎస్సై తిరుపతి, స్థానిక ఎస్సై సతీష్‌లు పాల్గొన్నారు.



పీసీ గ్రామ సభను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామ పంచాయతీలో అనేక సార్లు వాయిదా పడుతూ వస్తున్న పీసా గ్రామసభను తక్షణమే ఏర్పాటు చేసి పీసా కమిటీ ని ఎన్నుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరారు. మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పీసా కమిటీ ఉపాధ్యక్షుడు, కార్యదర్శిని ఎన్నుకునేందుకు శుక్రవారం గ్రామ సభను ఏర్పాటు చేశారు. గ్రామ సభకు పూర్తి స్దాయిలో ప్రజలు హాజరు కాకపోవడంతో పంచాయతీ కార్యదర్శి బి.క్రాంతి కుమార్ పీసా గ్రామ సభను వాయిదా వేసినట్లు ప్రకటించడంతో గ్రామస్థులు స్దానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించారు. అనేక సార్లు వాయిదా పడుతూ వస్తున్న పీసా గ్రామ సభను ఏర్పాటు చేసి పీసా కమిటీని ఎన్నుకోవాలని ఎంపీవో రజనికి వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు అజ్మీర వెంకన్న, గుగులోత్ సాయి కుమార్, వి.సంతోష్, వాగ్యాఅనిల్, గాంధీ, బావ్ సింగ్, కిరణ్, రాజారాం తదితరులు ఉన్నారు.

యూపీ ముఖ్యంత్రి యోగి ఆదిత్య నాధ్ రాజీనామా చేయాలి

విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల

నవతెలంగాణ-మహబూబాబాద్/గార్ల



121 మంది మరణించి, ఎందరో గాయాల పాలైన బోలే బాబా ఘటనకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణమని. ఈ ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహిస్తూ ఉత్త రప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాజీనామా చేయాలని విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉత్తర ప్రదేశ్ బోలే బాబా ఘటనలో మరణించిన వారికి రూ.30 లక్షలు, గాయపడ్డ వారికి రూ.పది లక్షల రూపాయలు నష్ట పరిహారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలని కోరారు. బోలే బాబా లాంటి ఘటనలు పునరావత్తం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందు చూపుగా తగు జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తరప్రదేశ్‌లో బోలే బాబా ఘటనలో మరణించిన 121 మందికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.


8 లీటర్ల గుడుంబా స్వాధీనం..

నవతెలంగాణ-గార్ల:

ప్రభుత్వ నిషేధిత నాటు సారాను స్వాధీనం చేసుకొని మహిళ పై కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాలాజీతండాలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇదే గ్రామానికి చెందిన అజ్మీర రేనా అనే మహిళ తన ఇంట్లో 8 లీటర్ల గుడుంబా, 150 లీటర్ల బెల్లం పానకాన్ని కలిగి ఉండగా స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు తెలిపారు. నిషేధిత నాటు సారాను కలిగి ఉన్న మహిళ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని గుర్తూరు హైస్కూల్లో శుక్రవారం చైత్ర శ్రీ ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, షూస్, నోట్ బుక్స్, ప్లేట్స్ , గ్లాసులు, టై, బెల్ట్ లు పంపిణీ చేశారు. అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు సంస్థ ఫౌండర్ చైర్మన్ మార్గం రమాదేవి తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

నవతెలంగాణ- దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లాలోని నర్సిం హులపేట మండలం బొజ్జన్నపేట గ్రామనికి చెందిన ఓ మహిళ చికిత్స పొందుతూ వివాహిత మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన కందుకూరి స్రవంతి(34) కిరాణం షాపు నిర్వహిస్తూ పెట్రోల్, డీజిల్ అమ్ముతున్నారు. గత నెల 4న పెట్రోల్ బాటిల్ బయటకు తెస్తుండగా బాటిల్ నుండి పెట్రోల్ డ్రాప్స్ కింద ఉన్న కరెంట్ బోర్డుపై పడటంతో మంటలు చెలరేగాయి. షాపులో ఉన్న పెట్రోల్, డీజిల్ అంటుకుని మంటలు తీవ్రం కావడంతో స్రవంతికి కూడా అంటుకున్నాయి. తీవ్ర గాయాలతో హైదరాబాద్ ఉస్మానియా హాస్పటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త రాజ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ చెప్పారు.